గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని వంగ రామయ్య పల్లి గ్రామంలో సీసీరోడ్డు పనులను ఎంపీపీ లకావత్ మానస, సర్పంచ్ వంగ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులు జరిగాయన్నారు. వంగరమయ్యపల్లిలో సిసి రోడ్డు నిర్మాణం కోసం రూ. 5 లక్షల రూపాయల పనులు ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



నవ తెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ పరామర్శించారు. మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన మరాఠి ఏల్లయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారిని శుక్రవారం పరామర్శించి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. మంత్రి హరీష్ రావు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మల్లుపల్లి గ్రామంలో మృతుని కుటుంబానికి యాభై కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పాలమాకుల చెంద్రయ్య.గణపురం రాంరెడ్డి. రుద్రారం మల్లేశం.నక్క మల్లేశం.కళాలి నర్సింలుతో పాటు తదితరులు ఉన్నారు.

బొంగోని సురేష్‌గౌడ్‌కు డాక్టరేట్



నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిలాపూర్ గ్రామానికి చెందిన బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఇంగ్లిష్ విభాగంలో ఏ స్టడీ ఆఫ్ మోడన్ డ్రామాటిక్ టెక్నిక్ ఇన్ సెలెక్ట్ ప్లేస్ ఆఫ్ గిరీష్ కర్నాడ్ అనే అంశంపై డాక్టర్ బ్రహ్మానందం ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.

రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

ఉప ఎన్నికల హామీల అమలులో భాగంగా రోడ్ నిర్మాణం పనులు ప్రారంభ మయ్యాయని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం అన్నారు. శుక్రవారం విలేకరులతో అయన మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తడకపల్లి, బండారుపల్లి, పెద్ద మాసాన్ పల్లి, ఎల్లారెడ్డిపేట కలుపుతూ ఉన్న రోడ్డు పని ప్రారంభమయ్యాయని తెలిపారు.రోడ్డు పనులు ప్రారంభించినందుకు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్కూల్ బస్సు, బైక్‌ఢీ

తండ్రీ కొడుకు దుర్మరణం



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండలం క్రిష్టాపూర్ కమాన్ సమీప దూరంలో స్కూల్ బస్సు, బైకు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో తండ్రీ కొడుకులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాయికోడ్ మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఎం సాధకలీ(65), ఆయన కుమారుడు మొహినొద్దీన్ జహీరాబాద్ పట్టణం నుంచి బైక్‌పై వస్తున్న క్రమంలో ఝరాసంగం మండల కేంద్రం నుంచి జహీరాబాద్ పట్టణానికి శుభకార్యానికి వెళ్తున్న అక్షర భారతి పాఠశాల బస్సు ఎదురెదురుగా వెళ్లి ఢీకొనడంతో మొహినొద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి మజ్కూరి సాదాకలీని జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కోహెడకు మంత్రి, ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-కోహెడ

కోహెడలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు శనివారం ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్ హాజరవుతున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు మంత్రి ఎమ్మెల్యే రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, వార్డు సభ్యులు, యువత విభాగం, విద్యార్థి విభాగం, పలు అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ



నవతెలంగాణ కొండపాక

మూగజీవాలకు ముందస్తు చర్యగా వేస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని కొండపాక వెటర్నరీ డాక్టర్ మోహన్లాల్ తెలిపారు. కుకునూరుపల్లిలో శుక్రవారం వెటర్నరీ జూనియర్ ఆఫీసర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. సందర్భంగా గొర్రెల కాపరులకు పలు సూచనలు చేశారు.

పేదలకు ఆర్థిక సాయం



నవ తెలంగాణ -గజ్వేల్

మల్లన్న సాగర్ పరిధిలోని వేముల గట్టుకు చెందిన కమ్మరి నరసింహులు కుటుంబానికి ఆర్థిక సాయం అందించినట్లు గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు వరదం నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి సూచనలకు పేద కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన చెప్పారు. అదేవిధంగా జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అంక్షారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ పాల్గొన్నారు.

దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ







వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-మద్దూరు

దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని రేబర్తి గ్రామంలో సీతారామ లక్ష్మణ, భక్తాంజనేయ, ముత్యాలమ్మ, పోచమ్మల, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపర్తి గ్రామంలో సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి రావడం అదృష్టమన్నారు. కరెంటు కష్టాలతో ఇతర రాష్ట్రాలలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని, తెలంగాణలో ఇళ్లకు వ్యవసాయ బావులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని తెలిపారు. రేబర్తి గ్రామంలో ఆసుపత్రి ఏర్పాటు చేసి ఒక డాక్టర్‌ను నియమిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడ కృష్ణారెడ్డి మద్దూరు దూళ్మిట్ట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి చొప్పరి వరలక్ష్మి సాగర్ సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ బిఆర్ఎస్ దూళ్మిట్ట మండల ప్రధాన కార్యదర్శి బర్మా రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం మగ్దంపూర్ గ్రామంలో బీరప్ప-కుర్మ కమ్యూనిటీ హాల్ ను రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం లైబ్రరీ భవనం, ఓపెన్ జిమ్, ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్, ఎస్సీ మాల పోచమ్మ దేవాలయానికి భూమి పూజ, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవాలు చేశారు. రాజగోపాల్ పేట గ్రామంలో రాజగోపాల్ పేట- ఒబులాపూర్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన, పల్లె ప్రకృతి వనం, ఏఎన్ఎం సబ్ సెంటర్, వాటర్ ట్యాంక్, స్మశాన వాటిక ప్రారంభోత్సవం, అలాగే సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండలం చెందిన ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రహదారి వంతెన ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

హైదరాబాదు-సిద్దిపేట-కరీంనగర్ వెళ్లే రాజీవ్ రహదారి వాహన ప్రయాణీకులకు ప్రయోజనం చేకూరేలా జిల్లా కేంద్రమైన సిద్దిపేట-పొన్నాల వై జంక్షన్ వద్ద చేపట్టిన వంతెనను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. బుల్లెట్ బండిపై కాసేపు ప్రయాణం సాగించారు. త్వరలోనే ఇదే జంక్షన్ సమీపంలో సిద్దిపేట నుంచి కరీంనగర్ వైపునకు ఫ్రీ లెఫ్ట్ తీసుకుని వెళ్లేలా.. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాలు లేని.. ప్రాక్టికల్ పరీక్షలు

- ఇంటర్ ప్రాక్టికల్స్ చూసి రాతలు
- ప్రతి విద్యార్థి నుంచి రూ.200 నుంచి రూ.500పైనే వసూలు
- ప్రయివేట్‌తో పాటు ప్రభుత్వ కళాశాల్లోనూ ఇదే తంతు
- ఇన్విజిలేటర్లకు సలక సదుపాయాలు, ముడుపులు
- నిరంతరం పర్యవేక్షణ: గోవింద్‌రావు, డీఐఈఓ సంగారెడ్డి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 15 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. మూడు దశల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరపాలని నిర్ణయించారు. మొదటి దశలో ఈ నెల 15 నుంచి 20 వరకు, రెండో దశలో 21 నుంచి 25 వరకు మూడో దశలో 26 నుంచి మార్చి 2 వరకు ప్రాక్టికల్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయి. రేపటితో రెండో దశ ప్రాక్టికల్స్ పూర్తవుతాయి. ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్న తీరును గమనిస్తే చూసిరాతలు తప్ప స్వతంత్రంగా విద్యార్థులు ప్రయోగాల ద్వారా నేర్చుకుని రాస్తున్నదిలేదు. ఒకరిద్దర్ని వైయివా అడిగి చెప్పినా చెప్పకపోయినా అందరికీ కళాశాల వాళ్ల ఇచ్చే పేమెంట్స్‌ను బట్టి మార్కులు వేస్తున్నారనే విషయం తెలుస్తోంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఇతర వొకేషనల్ కోర్సుల విద్యార్థులు ప్రాక్టీకల్ పరీక్షలు రాస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 123 ఇంటర్ బైపీసీ వాళ్లు 5,737 మంది ఎంపీసీ వాళ్లు 10,588 విద్యార్థులు, వొకేషనల్ విద్యార్థులు 8,363 మంది పరీక్షలకు హాజరవ్వాలి. మెదక్ జిల్లాలో జనరల్ ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1,206 మంది, వొకేషనల్ విద్యార్థులు 208 మంది హాజరవుతున్నారు. సిద్దిపేట జిల్లాలో 102 జూనియర్ కళాశాలలకుగాను జనరల్ విద్యార్థులు 5,105 మంది విద్యార్థులు, వొకేషనల్ 5,892 మంది పరీక్ష రాస్తున్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మళ్లీ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి.

చూసి రాస్తున్న విద్యార్థులు

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్ని వన్‌టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) విధానం ద్వారా పరీక్షా కేంద్ర ఎగ్జామినర్ సెల్‌ఫోన్‌కు అరగంట ముందే ఆన్‌లైన్‌లో పరీక్ష పేపర్‌ను పంపుతారు. మేసేజ్ రాగానే వెబ్‌సైట్ నుంచి ప్రశ్నాపత్రాల్ని డౌన్‌లోడ్ చేసి ఇన్విజిలేటర్లకు ఇస్తారు. హాల్‌టికెల్ ఆధారంగా ఏ విద్యార్థికి ఏ సెట్ ఇవ్వాలనే అంశాన్ని పేపర్ కోడ్ ఆధారంగా వెబ్‌సైట్‌లో పేర్కొంటారు. ఈ పద్ధతి బాగానే ఉన్నప్పటికీ విద్యార్థులకు ప్రశ్నపత్రం ఇచ్చాక వాళ్లు స్వతహాగా కళాశాలల్లో సైన్స్ ల్యాబ్స్‌లో ప్రయోగాల ద్వారా నేర్చుకున్న విషయాలను జవాబులుగా రాయాల్సి ఉంటుంది. జవాబులను విద్యార్థులకు అందిస్తున్నారు. వాటిని చూసి పరీక్షలు రాస్తున్నారు. పరీక్షా హాల్స్‌లో డ్యూటీ చేస్తున్న ఇన్విజిలేటర్లతో ముందే మాట్లాడుకుంటున్నందున ఈ వ్యవహారం గుట్టుగా సాగిపోతోంది. పరీక్షా సమయం ముగిసే వరకు పరీక్షల నిర్వహణ డ్యూటీకి వచ్చిన వాళ్లందరికీ కళాశాల యాజమాన్యం సలక సదుపాయాలు కల్పిస్తోంది. స్నాక్స్, భోజనం, టీలు అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి ఓ లెక్క కట్టి డబ్బులు తీసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రయివేట్ అయితే కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి ముందే ఒక్కొక్కరి నుంచి రూ.500, ప్రభుత్వ కళాశాలలైతే రూ.200 చొప్పున డబ్బులు వసూలు చేశారని సమాచారం. ఆ డబ్బుల్లోంచి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ డ్యూటీలు వేసుకున్న ఇన్విజిలెటర్లు, ఫ్లాయింగ్ స్కాడ్స్, ఇతర అధికారులకు వాటాలు పోతున్నట్లు చెబుతున్నారు. గురుకుల కళాశాలల్లో కూడా పిల్లల నుంచి డబ్బులు వసూలు చేసి పరీక్షల్ని చూసిరాయిస్తున్న పరిస్థితి కొనసాగుతోంది.

సైన్స్ ల్యాబులుండవు.. ప్రయోగాలు చేయించరు

ఇంటర్ విద్యార్థులే కాదు వొకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల కోసం ప్రతి కళాశాలలో సైన్స్ ప్రయోగాల కోసం ల్యాబ్స్ ఉండాలి. ఏడాది పాటు పాఠ్యాంశాలల్లో నేర్చుకునే విద్యార్థులు వాటిని ప్రాక్టికల్ నేర్చుకోవాలి. అలా థేరీ, ప్రాక్టికల్ రెండు రకాలుగా విద్యార్థులు నాలెడ్జ్‌ను సంపాదించుకుంటే తప్ప ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించలేరు. బైపీసీ విద్యార్థులకు బాటనీ సబ్జెక్ట్‌లో మొక్క, వేరు, కాండం, ఆకులు, పుష్పం, ఫలం అంశాలపై సెక్షన్ కటింగ్ చేయించాలి. అంతర్నిర్మాణంపై మైక్రోస్కాప్ ద్వారా అవగహన కల్పించాలి. జులవాజీ సబ్జెక్ట్ అయితే జంతువుల అవయవాలు, జీర్ణవ్యవస్థ, శ్వాస వ్యవస్థ, విసర్జన, నాడీ మండల వ్యవస్థ ఇలా ప్రతి విషయాలపైనా కూడా విద్యార్థులకు వాటిని చూపిస్తూ అవగహన కల్పించాలి. ఫిజిక్స్‌లో అయితే అయస్కాంతం, ధ్వని తరంగాలు, భూమి ఆకర్షణ శక్తి, లఘులోలకం, కొలతలు, స్క్రూగేజ్ వంటి వస్తువులతో ప్రాక్టికల్స్ చేయించాలి. రసాయన శాస్త్రంలో మూలకాలు, వాటి లక్షణాలు, లవణాలు, రసాయనాల వినియోగం, చర్యల గురించి విశ్లేషణ చేయిస్తారు. ఇలాంటి ప్రయోగాలు చేయిస్తున్న పరిస్థితి ఏ కళాశాలల్లోనూ లేదు. ఏమైనా సబ్జెక్ట్ బోధించడం, వారితో రీడింగ్ చేయించడానికే పరిమితమవుతున్నారు. ల్యాబ్స్ ఉత్సవ విగ్రహాల్లా ఉంటున్నాయి తప్ప విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తవ్వగానే ప్రయోగాలు చేయిస్తున్న పరిస్థితి ఇంటర్ కళాశాల్లో కనిపించట్లేదు.

పారదర్శకంగా పరీక్షల నిర్వహణ

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. కేటాయించిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసేందుకు ఫ్లాయింగ్ స్కాడ్స్, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణపై మార్గదర్శకాలున్నాయి. ఎక్కడా లోపాలు జరిగేందుకు అవకాశంలేదు. ప్రత్యేకంగా నిఘా కొనసాగుతోంది.

- గోవిందరావు, ఇంటర్ ఉన్నతాధికారి, సంగారెడ్డి

కంటి వైద్య శిబిరం పరిశీలన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని 17వ వార్డులో కొనసాగుతున్న కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం సిద్దిపేట డీఎంహెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ సందర్శించారు. కంటి వైద్య శిబిరంలో సమస్యలు, రోజువారి పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ సౌమ్య, డిపిఎంఓ హన్మారెడ్డి, క్యాంపు మెడికల్ ఆఫీసర్‌డా వర్దిక,హెల్త్ సూపర్‌వైజర్ కనకయ్య, మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, ఏఎన్ఎం లు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమంలో బాగంగా 164 మంది కి కంటి పరీక్షలు చేశామని వైద్య అధికారి రాధ కిషన్ తెలిపారు. శుక్ర వారం మండలంలోని ఎల్లారెడ్డి పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగు తుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ రోజు 164 మందికి కంటి పరీక్షలు చేశామన్నారు.ఇందులో 15 మందికి మోతిబిందు,12 మందికి మెల్ల కన్ను,ఒక్కరికి కంటిపై పొర ఉందని గుర్తించమన్నారు.53 మందికి దగ్గరి చూపు కోసం కంటి అద్దాలు,34 మందికి రెండు రకాల అద్దాలు ఆడార్ కోసం పంపించామని తెలిపారు. కార్యక్రమంలో కంటి డాక్టర్, సూపర్వేజర్ శ్యామల,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,విఆర్ ఎలు తదితరులు ఉన్నారు.

ఆరు సంవత్సరాల నిబంధనతో ప్రభుత్వ పాఠశాలపై తీవ్ర ప్రభావం

- టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు



నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రంలో ఒకటవ తరగతి ప్రవేశాలలో ఆరు సంవత్సరాల తర్వాతే పిల్లలు పాఠశాలల్లో చేరాలనే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పాఠశాలలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కరెడ్ల రాజిరెడ్డి, మేర్గోజు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు ఆరేండ్లు నిండాలంటూ రాష్ట్రాలకు లేఖ రాసిందని, ఆరేండ్ల నిబంధన కనుక రాష్ట్రాలు అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరక ప్రైవేటు పాఠశాల వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో గత 50 సంవత్సరాల నుంచి ఒకటవ తరగతిలో చేరేందుకు ఐదు సంవత్సరాల కనీస వయస్సు నిబంధన అమలులో ఉందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల లేకపోవడం, అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతుల నిర్వహణ సరిగా లేకపోవడంతో 80 శాతం మంది తల్లిదండ్రులు మూడేళ్లు నిండిన బాల బాలికలను ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పిస్తున్నారని, ఇది ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అభివృద్ధికి చట్టబద్ధత కల్పించే పనిలో భాగమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒకటవ తరగతి ప్రవేశాలలో ఆరు సంవత్సరాల నిబంధనను ఉపసంహరించుకొని ఐదు సంవత్సరాల నిబంధనను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మున్సిపాలిటీలో సుమారు 100 మంది కార్మికులు, సిబ్బంది ఉన్నారని, వీరందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నిరుడు స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్‌లో మున్సిపల్ సిబ్బంది కార్మికులు పొద్దున 4.30 నుంచి వారు గజ్వేల్ ని శుభ్రంగా ఉంచుతూ మోరీలు తీస్తూ రోడ్లు ఊడుస్తూ చెట్లు చెత్తాచెదారని పరిశుభ్రంగా చేస్తున్నారని వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులందరికీ గజ్వేల్ లో డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి మున్సిపల్ లో కార్మికులందరూ దళితులే చాలామంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ఇల్లు చూస్తే అన్ని పెంకుటిల్లే ఉన్నాయన్నారు. మున్సిపల్ లో కార్మికులందరూ 60 మంది దాకా పాతబస్తీలో ఎస్సీ కాలనీ వాసులే వారి అందరి ఇండ్లు పెంకుటిన్లు, పూరిగుడిసెలు ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూములు అందరికీ మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాన్ని ఐదు లక్షల రూపాయలు కేటాయించి దళితులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దళితులకు డబుల్ బెడ్ రూములు అందరికీ వారి వారి స్థలాల్లో కట్టిస్తామన్న మంత్రి హరీష్ రావు వెంటనే స్పందించి డబ్బులు మంజూరు చేయాలన్నారు. మంత్రి హరీష్ రావు, ప్రభాకర్ రెడ్డిలు ఇప్పటివరకు దళిత వాడలను పరిశించలేదన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపల్ లో ఉన్న కార్మికుల గురించి పూర్తిస్థాయిలో తెలుసుకొని వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దళితులను పట్టించుకోని ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తాం అన్నారు.

సిటిజన్ క్లబ్ నూతన అధ్యక్షులుగా మురళీధర్



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని సిటిజన్ క్లబ్ నూతన కార్యనిర్వహక కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు హాజరై కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిటిజన్స్ క్లబ్ కోసం సంపూర్ణ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. నిత్యం దినచర్యగా వాకింగ్, యోగ, ప్రాణాయామం చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని క్లబ్ సభ్యులకు సూచించారు. కోమటి చెరువు- నెక్లెస్ రోడ్ లో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఉన్నదని, అలాగే సిద్దిపేట బాలికల హైస్కూలులో సైతం సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే సిద్దిపేటలో 50 పడకల ఆయూష్ ఆసుపత్రి తేనున్నట్లు తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీధర్ మంత్రికి శాశ్వత సభ్యులుగా సభ్యత్వాన్ని అందించారు. నూతన కార్యవర్గంలో నాయిని నరసింహారెడ్డి, అంబటిపల్లి భాస్కర్, బోనాల కక్కయ్య శ్రీనివాస్, రాందాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

'కాంట్రాక్ట్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి. అమలు చేయని పరిశ్రమల వద్ద సీఐటీయూ ఆందోళన చేస్తాం. కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, సెలవులు, బోనస్ అమలు చేయాలి. ఓటీ చేయించుకుంటే డబుల్ పేమెంట్ చెల్లించాలి' అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య డిమాండ్ చేశారు. బొంతపల్లి కమాన్ దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికులతో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య హాజరై మాట్లాడుతూ పరిశ్రమలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు భోజనం, టీ, టిఫిన్ ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు కచ్చితంగా చెల్లించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ బోనస్ ,సెలవులు తప్పక అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. పరిశ్రమలపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. చాలా పరిశ్రమలలో ఓటి డబుల్ పేమెంట్ ఇవ్వట్లేదన్నారు. 12 గంటల డ్యూటీని వెంటనే నిలిపివేయాలన్నారు. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఎనిమిది గంటల డ్యూటీ మాత్రమే చేయించుకోవాలన్నారు. అదనంగా పని చేయించుకుంటే ఓటి డబుల్ పేమెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీధర్‌రావు, వెంకటేష్ గౌడ్, నరసింహగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సమితి పార్టీ బలోపేతానికి కృషి



నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రక్షణ సమితి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలంగాణ రక్షణ సమితి పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సిలి వేరి ఇంద్ర గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వేల మంది విద్యార్థుల ఆత్మ బలిదానం తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం లో నిరుద్యోగుల ఆశ నెరవేరడం లేదన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదం తో అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ కల్పన లో ప్రభుత్వం విఫలమైందన్నారు. యువత నిరాశ నిస్పృహలకు లోనవుతున్న ఉద్యోగ కల్పన లేక యువత నైరాశ్యం లోకి వెళ్ళడం జరుగుతుందని త్వరలోనే తెలంగాణ రక్షణ సమితి ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కావాలంటే పరిశ్రమలు తీసుకురావాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన, గజ్వేల్ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉండడం తో యువత ఉపాధి కలుగుతుందని ఎంతో ఆశపడమన్నారు. తొమ్మిది సంవత్సరాల్లో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పి గ్రామాలు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి పార్టీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.

ఖాదిర్‌ఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పోలీసులు ఖాదిర్‌ఖాన్‌పై చైన్‌స్నాచింగ్ కేసి బనాయించి చిత్రహింసలకు గురిచేసి మరణానికి కారకులయ్యారని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ అన్నారు. దొంగతనంతో సంబంధం లేని వ్యక్తిని అరెస్టు చేసి హింసించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఖాదిర్ ఖాన్ కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం, డబుల్ బెడ్ రూమ్ తో పాటు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఖాదర్‌ఖాన్ మరణంతో భార్య ముగ్గురు పిల్లలు అనాథలయ్యారన్నారు. పోలీసులు చేసిన తప్పుకు ఓ నిండుప్రాణం బలైందన్నారు. ఫ్రెండ్లీ పోలీసు అని ఒకవైపు ప్రభుత్వం ఊదరకొడుతుంటే మరోవైపు పోలీసులు తమ కర్కశత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎండి సర్దార్, సిఐటి జిల్లా కార్యదర్శి బసవరాజ్ కోశాధికారి నరసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సంవత్సరాలు గడిచిపోతున్నా వేతనాలు ఇవ్వరా



నవ తెలంగాణ-రాయపోల్

పనులు చేసి సంవత్సరాలు గడిచిపోతున్నా వేతనాలు ఇవ్వక పోవడం బాధాకరమని డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. రాయపోల్ మండలం కృష్ణసాగర్ గ్రామంలో పనిచేసే గ్రామీణ ఉపాధి హామీల కూలీల సమస్యలను శుక్రవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే సంవత్సరాలు గడిచిపోయిన ఇంతవరకు వేతనాలు రాలేదని కూలీలు ఆవేదం వ్యక్తం చేశారు. సంవత్సరం క్రితం సరస్వతి,లక్ష్మి వివిధ గ్రూపులలో 20 మంది నుండి 30 మంది కృష్ణసాగర్ నుండి రాయపోల్ రోడ్డు పక్కన ఉన్న చెట్లకు గుంతలు తీసిన డబ్బులు ఇది వరకు రాలేదని కూలీలలు వాపోయారు. కొత్తగా ఈ సంవత్సరం ఏర్పడ్డ ఫోటో పని వల్ల ఉదయం 8:00 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పనిచేయడం ఎండలు ఎక్కువగా కొట్టడం వల్ల కూలీలు ఇబ్బందికి గురవుతున్నారు. ఉపాధి హామీ పథకం పని ప్రదేశంలో ఉండాల్సిన సౌకర్యాలు టెంటు, మంచి నీరు, ప్రథమ చికిత్స పెట్టే ఎలాంటి సౌకర్యాలు కూడా లేకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్ వేతనాలు ఇప్పించి చట్టం ప్రకారం సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

లబ్ధిదారులకు పట్టాల పంపిణీ



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రభుత్వ స్థలంలో కబ్జాలో ఉండి ఇంటి నిర్మాణం చేసుకుని స్థిర నివాసం ఉన్న వారికి ప్రభుత్వ ఆదేశాలతో పట్టా సర్టిఫికేట్లను అందజేస్తున్నట్టు ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్ళాకల్, లింగారెడ్డిపేట గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు పట్టాలను శుక్రవారం రోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, తహశీల్దార్ భిక్షపతిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనకంటే ముందు ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకుని నివాసమున్నవారు ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకున్న వారికి మత్రమే సర్టిఫికేట్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జీవో నం 58, 59 ప్రకారం ప్రభుత్వ భూమిలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న వారికి రెగ్యులరైజ్ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు ప్రేమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో ప్రజాగోష కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమరవీరులకు, వారి కుటుంబాలకు ఎలాంటి విలువ ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్‌ను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్, వంగపల్లి రేబర్తి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్, ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఫోక్ సింగర్ బాలు కె.అసురకు సన్మానం

నవతెలంగాణ-నారాయణఖేడ్

నిత్యం సమాజాన్ని చైతన్యం చేస్తూ.. పాట ద్వారా ప్రజలను ఆకర్షిస్తున్న ఫోక్ సింగర్ బాలు కె అసురని డీఐసిసిఐ సౌత్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కిరణ్ చంటి శుక్రవారం ప్రత్యేకంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నంది అవార్డు పొందినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇలాంటి సింగర్లను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్, పోతుల గూడా బీఆర్ఎస్ యువ నాయకులు ఎన్కోటి మోహన్, క్రాంతి సేన సభ్యులు ప్రేమ్ కుమార్, ఆగస్తిని తదితరులు పాల్గొన్నారు.



కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడండి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని బీజేపీ సీనియర్ నేత కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో బొల్లారంలో కుక్కలు, కోతులు ప్రజలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయన్నారు. దీంతో స్థానికులు భయాందోళనలో ఉంటున్నారన్నారు. వెంటనే అటవీశాఖ అధికారులతో మాట్లాడి కుక్కలను, కోతులను అటవీ ప్రాంతానికి తరలించి ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కుక్కలు, కోతుల దాడిలో ఎవరైనా గాయపడితే పూర్తిగా మీరే బాధ్య వహించాల్సి ఉంటుందని కమిషనర్‌కి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.



హత్యకేసులో ఒకరికి జీవిత ఖైదు..



నవతెలంగాణ-వట్‌పల్లి

హత్యా నేరంలో ఒకరికి జీవితఖైదుతోపాటు వేయి రూపాయల జరిమానాను విధిస్తూ డిస్ట్రిక్ కోర్టు జడ్జి శ్రీధర్ రెడ్డి శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగులపల్లి గ్రామానికి చెందిన పంచలింగాల చంద్రయ్య(41) 2013లో హత్యకు గురయ్యా డు. దీంతో మృతుడి కొడుకు నాటి ఉమ్మడి మండలం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారించగా.. మొటికె పోచయ్యతో పాటు మరో ఇద్దరు నిందితులు హత్య చేసినట్టు తేలింది. దీంతో అప్పటి ఎస్ఐ నరేందర్, సీఐ సైదా నాయక్‌లు నిందితుడు మొటికె పోచయ్యను రిమాండ్‌కు తరలించారు. కాగా మరో ఇద్దరు నిందితుల ఆచూకీ ఇప్పటివరకు లేకుండా పోయింది. 2017లో కేసు విచారణ ప్రారంభం కాగా.. శుక్రవారం నిందితుడికి జీవిత ఖైదుతోపాటు వేయి రూపాయల జరిమానాను జడ్జి విధించారు.



చింత ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు

నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని స్థానిక దుర్గ భవాని మందిరంలో గొల్లకేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి ఆంజనేయుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింతా గోపాల్ పాల్గొని.. చింతా ప్రభాకర్ ఆరోగ్యం త్వరగా కోలుకొని మళ్లీ రాజకీయ ప్రస్థానంలో తనదైన శైలిలో ముందుకు నడవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్ కుమార్, నర్సింలు, రాములు, చంద్రయ్య, ఆదర్శ్, శ్రీనివాస్, శంకర్, సుభాష్ , రాము, సురేష్ పాల్గొన్నారు.



మున్సిపాల్టీలో 155 వరకు వీధి కుక్కల పట్టివేత

నవతెలంగాణ-జోగిపేట

అంబర్ పేట్‌లో వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల బలుడు ప్రదీప్ మరణించడంతో.. జోగిపేటలో అధికారులు అప్రమత్తం అయ్యారు. వీధి కుక్కల నియంత్రణలో భాగంగా శుక్రవారం అందోల్, జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవిబాబు పర్యవేక్షణలో పట్టణంలో వరంగల్‌కు చెందిన వారు వచ్చి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుమారుగా 155 వీధి కుక్కలను పట్టుకున్నారు. వారు వెంట తెచ్చుకున్న వాహనాల్లో వాటిని బంధించారు. మరొక దఫా సాయంత్రం కూడా వీధి కుక్కల వేటను కొనసాగించారు. కాగా పట్టణంలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ రవిబాబు తెలిపారు.



వాసర్ పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని వాసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈఓ శంకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు తీరును పరిశీలించి.. విద్యాబోధన తీరును, పలు రికార్డులను పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెలబస్‌ను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను, టైం టేబుల్‌ను పాటిస్తూ విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా? అందరు హాజరవుతున్నారా.. లేదా? అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా టెన్త్ విద్యార్థిని పవిత్ర బడికి రావడం లేదని తెలుసుకొని.. వెంటనే లచ్చునాయక్ తాండాకు వెళ్లి పవిత్ర పేరెంట్స్‌తో మాట్లాడి పాఠశాలకు పంపాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. కాగా ఆ బాలిక బడికి వచ్చి, టెన్త్ ప్రీ ఫైనల్ పరీక్షలు రాసేందుకు విద్యార్థిని సిద్ధమైందన్నారు. సీఆర్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

కేతకి హుండీ ఆదాయం రూ.25,18,543



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హుండీ ఆదాయాన్ని ఆలయ మహా మండపంలో లెక్కించారు. గత రెండు నెలలుగా భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని ఎండోమెంట్ అధికారులు, ఆలయ కార్య నిర్వహణ అధికారులు, పాలకవర్గం చైర్మన్ ఆధ్వర్యంలో లెక్కించగా.. రూ. 25,18,543 వచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉండి లెక్కింపు ఉదయం నుండి రాత్రి 7:30 గంటల వరకు కొనసాగింది. ఆలయ చైర్మెన్ నీలా వెంకటేశం గుప్తా, ఆలయ ఇంచార్జ్ కార్య నిర్వహణ అధికారి శశిధర్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ధర్మకర్తలు ఎంపీ నాగన్న, నాగన్న సజ్జన్, లక్ష్మయ్య, సంగన్న, సాయి తదితరులు పాల్గొన్నారు.

దొడ్డికొమరయ్య విగ్రహావిష్కరణ జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

రేపు(ఆదివారం) సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య కురుమ కాంస్య విగ్రహావిష్కరణ మరియు కురుమ సంఘం భవనం భూమి పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని కురుమ సంఘం జిల్లా యువత అధ్యక్షుడు కే ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథులైన మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి, కుర ుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ, స్థానిక ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌లకు స్వాగతించేందుకు జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో గణేష్ గడ్డలోని గణేష్ ఆలయం నుంచి సంగారెడ్డి ఐబి వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.

కొనుగోలు కేంద్రాలకు ప్రణాళికలు రూపొందించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో యాసంగి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సీఎస్ ఆధ్వర్యంలో డిసిఎస్ఓ, డిఆర్‌డిఓ, జెడి అగ్రికల్చర్, డీఎంసీఎస్, డీసీఓ, డీఎంఓ, ఎఫ్సిఐ డిఎం, డీటీలు, రవాణా కాంట్రాక్టర్లు మరియు రైస్ మిల్లర్లతో వరి కొనుగోలు కేంద్రాలు యాసంగి 2022-2023 పై ప్రణాళిక కలెక్టరేట్ ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. యాసంగిలో 2,0,7000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసినట్టు తెలిపారు. అందుకు అనుగుణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి కొనుగోలు క్షేత్ర స్థాయి శిక్షణ, పీపీసీలకు పరికరాలు, గన్నీల ముందస్తు ఏర్పాట్లు, మిల్లులకు వరి ధాన్యం కేటాయింపు, ధాన్యం నిల్వ ఏర్పాటుపై మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



గీతమ్‌లో దళితుల రచనలపై జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'వ్యవహారిక పత్రికలు, దళిత రచనలు, వెలువరించడంలోని సాదక బాధకాలు' అనే అంశంపై మార్చి 1-3 తేదీల్లో జాతీయ సదస్సును నిర్వహించనున్నారు. మైసూరులోని భారతీయ భాషల కేంద్ర సంస్థతో దళిత సాహిత్యాన్ని రాయడం, విశ్లేషించడం, అనువదించడాన్ని సమన్వయం చేస్తున్న సంస్థల (కళలు, మానవీయ శాస్త్రాల పరిశోధనా మండలి, నాటింగ్ హామ్ ట్రెంట్-పాల్ వాలెరీ విశ్వవిద్యాలయాల) సహకారంతో దీనిని నిర్వహిస్తున్నట్టు సదస్సు సమన్వయకర్త డాక్టర్ శాంతన్ మండల్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.దళిత సాహిత్య ప్రపంచం రావడానికి, వర్ణ, జాతిపై విభిన్న సామాజిక రాజకీయ చర్చలను ప్రసారం చేసిన వివిధ భారతీయ భాషా పత్రికలలో పనిచేసేవారు, పరిశోధక విద్యార్థులు, బోధకులను ఈ సదస్సు ఆహ్వానిస్తోందన్నారు. వివిధ కులాలు, భాషల మధ్య జరుగుతున్న సంభాషణలు, ఆలోచనల మార్పిడి, స్వీయ శోధన, ఆత్మ పరిశీలనను ఈ సదస్సు ప్రోత్సహిస్తున్నట్టు డాక్టర్ శాంతన్ చెప్పారు. పత్రికా పరిశ్రమ, దేశీయ పత్రికలు, భాష, జాతి జాతీయత, కులం, జానపద కళా ప్రక్రియలు వంటి అంశాలపై ఔత్సాహికులు పత్ర సమర్పణ చేయొచ్చన్నారు. ప్రొఫెసర్ టి.ఎం.యేసుదాసన్, జేవీ పవార్, కళ్యాణి ఠాకూర్ చరల్, నకుల్ మాలిక్, ప్రొఫెసర్ రేఖా మెశ్రమ్, ప్రొఫెసర్ జె. బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ రాజ్ కుమార్ హన్స్, హరీష్ మంగళం, ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, ప్రొఫెసర్ పి. తిరుమల్, ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ వంటి ప్రముఖ వక్తలు ఈ సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఆసక్తి ఉన్నవారు, తమ పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్ jhiraman@gitam.edu / smondal@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

సమాచారం లేకుండా 'డ్రా' తీయడంలో ఆంతర్యమేంటి?



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి లబ్దిదాలరులకు కూడా సమాచారం ఇవ్వకుండా డ్రా తీయడంలో ఆంతర్యం ఏమిటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామచందర్ ప్రశ్నించారు. నిజమైన లబ్దిదారులకే ఇండ్లను కేటాయిస్తే.. డ్రా తీసే తేదీని వారికి ఎందుకు తెలియపరచలేదన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జహీరాబాద్ పట్టణంలో ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం అనేక ఏండ్ల నుంచి చెబుతున్నప్పటికీ.. ఆచరణలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతున్నదన్నారు. ఇల్లు లేకుండా కిరాయిండ్లలో ఉంటూ.. అద్దె చెల్లించడానికి కూడా ఇబ్బందిపడుతున్న అసలైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు రాకపోవడం విడ్డూరంగా ఉన్నదన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులకు ఇష్టం వచ్చిన వాళ్ల పేర్లు రాసి లాటరీ తీస్తున్నట్టుగా ప్రజల్లో అనుమానం కలుగుతున్నదన్నారు. లబ్దిదారులకు తెలియకుం డానే డ్రా తీయడం చూస్తే.. ఈ ఆరోపణలకు బలం చేకూరుతున్నదన్నారు. అంతే కాకుండా డ్రా తీసే సందర్భంగా కేవలం పేరును మాత్రమే ప్రకటిస్తూ.. భర్త పేరుగాని, ఇంటి నెంబర్ గానీ, వార్డ్ నెంబర్ గానీ ఎలాంటి సమాచారం తెలపడం లేదన్నారు. తుతూ మంత్రంగా డ్రా తీసి.. అనర్హులకు కూడా ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. కాబట్టి లబ్ది దారుల లిస్టును మరోమారు పరిశీలించాలన్నారు. లేని యెడల అర్హులైనా ఇండ్లు రాని పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయాన్ని, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పటాన్‌చెరు, రామచంద్రపురం మండలాల్లోని వివిధ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. సీపీఎస్, ఎన్ఈపి-2020లను రద్దు చేయాలన్నారు. భాషా పండితులు, పీఈటీలకు కల్పించాలని, ప్రతినెల మొదటి తేదీ నాడే వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, కేజీబీవీ యుఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్‌లు, పిఆర్సి అనుబంధ జీవోలు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కాంట్రాక్టు- ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పాఠశాల విద్యారంగం, ఉన్నత విద్యారంగంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా, నిబద్ధత‌గా పనిచేసే ఎన్నో పోరాటాల్లో భాగస్వాములైన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పాపన్న గారి మాణిక్ రెడ్డిని ఉపాధ్యాయులు అధ్యాపకులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి.శ్రీనివాసరావు, పటాన్‌చెరు మండల ప్రధాన కార్యదర్శి జి.ప్రభాకర్, అధ్యక్షులు ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

సమాధులను ధ్వంసం చేసిన వెంకటరెడ్డిని అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-హత్నూర

దళితుల సమాధులను ధ్వంసం చేసిన వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని.. లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని సుల్తాన్ పూర్ ఏఐఎస్ఎస్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమొల్ల నర్సింగ్ రాజ్ హెచ్చరించారు. సుల్తాన్‌పూర్ దళితులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎస్‌డి ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. సుల్తాన్‌పూర్‌లోని సర్వే నెంబర్ 105/1గల ప్రభుత్వ భూమిలో అనేక ఏండ్లుగా దళితులు స్మశానవాటిక ఏర్పాటు చేసుకొని అందులో సమాధులు నిర్మించుకున్నారన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన అగ్రకుల పెత్తందారీ నల్లగండ్ల వెంకటరెడ్డి.. ప్రభుత్వ భూమి తనదంటూ.. దౌర్జన్యంగా సమాధులను ధ్వంసం చేశాడని.. ఇది దారుణమన్నారు. వెంకట్ రెడ్డి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. సర్వే నంబర్ 105/1లో గల భూమి సర్వే చేసి ప్రభుత్వ భూమి కాపాడాలని, పట్టాలున్న దళితులకు పొజిషన్ చూపెట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ ఉపాధ్యక్షులు ఎస్. కృష్ణా విజయ్ సాయికుమార్, అశోక్, విక్కీ, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.





అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి నీలం మధు సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ మాజీ వార్డు మెంబర్ బంగారుగళ్ల శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పటాన్చెరు నియోజకవర్గ చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్.. తక్షణసాయంగా రూ. 10,000ను బాధితుడికి అందజేశారు. కాగా బాధితుడి కుటుంబ సభ్యులు మధుకి కృతజ్ఞతలు తెలియజేశారు. బొల్లారం ఎస్ఎంఆర్ సభ్యులు, బీఆర్ఎస్ బొల్లారం మున్సిపల్ కార్మిక శాఖ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ , అన్వర్, రాజు, మంకు రాజు, జిన్నారం సురేష్, నాయి కోటి రమేష్, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆర్టీసీ బసుస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని.. ప్రతీ ఒక్కరూ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం అన్నారు. శుక్రవారం చికుర్తి గ్రామంలో సర్పంచ్ సరోజినీ భూమారెడ్డితో కలిసి ఆర్టీసీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. నిత్యం చీకుర్తి గ్రామం గుండా 15 ట్రిప్పుల బస్ సర్వీస్‌లు నడిపిస్తున్నావ ఎన్నారు. శుభకార్యాలకు, విహార యాత్రలకు 10శాతం రాయితీ ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇస్తున్నదన్నారు. దీన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. వికలాంగులకు రాయి తీ బస్సు పాసులు ఇస్తున్నామన్నారు. మార్కెటింగ్ సేల్స్ మేనేజర్ పాండు, సహాయక మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు గోపాల్ రెడ్డి, రవి, దావూద్, ప్రజలు ఉన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

నవతెంగాణ-జిన్నారం

భక్తి భావనలతో నూతన దేవాలయాల నిర్మాణాలు చేపట్టడం సంతోషదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన అయ్యప్ప స్వామి, సాయిబాబా దేవాలయాల భూమి పూజ కార్యక్రమాలకు శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు, పురాతన ఆలయాల పునరుద్ధరణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. సాయిబాబా, అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణాలకు సైతం తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, సర్పంచ్ రేఖ కృష్ణ, ఎంపీటీసీ సంతోషి మహేష్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించి.. నాయబ్ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గల రామచంద్రరెడ్డికాలనీలోని 403 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఉన్నదన్నారు. ఈ సర్వే నంబర్‌లో ఖాళీగా ఉన్న స్థలంలో అంగన్వాడీ సెంటర్, పార్క్ ఏర్పాటు చేసుకోవాలని కాలనీవాసులు నిర్ణయించుకున్నారన్నారు. అయితే ఈ ఖాళీ స్థలంపై అధికార పార్టీకి చెందిన నాయకుల కన్ను పడిందని.. భూమిని ఆక్రమించుకొని తన ప్రైవేట్ సైన్యంతో కాలనీవాసులను సదరు నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఈవిషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా.. నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. కొత్త సర్వే నెంబర్‌లు సృష్టించి ప్రభుత్వ భూమిని తమ పేర్లపై రిజిస్టర్ చేసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కాలనీవాసులు కృష్ణ, అశోక్, మల్లేష్, వీరమని, రజిత, మల్లేష్, వీరేశం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హుగ్గెల్లి రాములు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ జహీరాబాద్ మండలాధ్యక్షులు, కార్మిక, కర్షక నాయకులు హుగ్గెల్లి రాములు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పార్టీ నాయకులు, ప్రతినిధులు, అభిమానులు పెద్ద మొత్తంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పట్ట ణంలోని ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కార్యాలయంలో పార్టీ ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్మికుల సమక్షంలో రాములన్న కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాటల్లాడుతూ.. రాములన్న కార్మిక, కర్షకులకు చేసిన సేవల ను కొనియాడారు. అనునిత్యం ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా రన్నా రు. కార్యక్రమం ఉద్దేశించి రాములన్న మాట్లాడుతూ.. తన జీవితాంతం ప్రజాసేవకే అంకితం చేస్తానన్నారు. కార్మిక సేవకు కట్టుబడి అహర్నిశలు వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కాగా ఆయనకు ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎ ంఎస్ చైర్మెన్ శివకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ తన్వీర్, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంజిఆర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పంచాయతీ సర్పంచ్‌లు రాజు, విజయ్, కేష, ఎంపీటీసీ సభ్యులు రాములు, కిషన్ రాథోడ్, నారాయణ, మోహన్‌రెడ్డి, మహమ్మద్ ఇస్మాయిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖాదీర్‌ఖాన్ కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీసుల లాఠీ దెబ్బల మూలంగానే ఖాదీర్ ఖాన్ మృతి చెందాడని.. అతని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బీఎస్‌పి సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు యం. వినోద్ కుమార్, బిఎస్‌పి మైనార్టీ సెల్ కన్వీనర్ అబూబకార్ డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వైఖరిని నిరసిస్తూ.. బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి ఏవోకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బంగారం దొంగతనం కేసులో ఖాదీర్ ఖాన్‌ను అనుమానితుడుగా భావించి పోలీసులు థర్డ్ డిగ్రీ చేయడం వల్లనే అతడు మృతి చెందాడని ఆరోపించారు. అయితే ఈ ఘటనలో కేవలం పోలీస్ అధికారులను సస్పెండ్ చేసినంత మాత్రాన బాధిత కుటుంబానికి న్యాయం జరిగినట్టు కాదన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఖాదీర్‌ఖాన్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియో, అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లల చదువు బాధ్యత, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక ఎకరా భూమిని అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎ హెచ్చరించారు. బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ జగదీష్, డీఎస్పీ జనరల్ సెక్రెటరీ మామిడిపల్లి బాలయ్య, మైనార్టీ సెల్ కో కన్వీనర్ జుబేర్, జిల్లా మహిళా కన్వీనర్ పల్లవి, నాయకులు శ్రీధర్ మైపాల్ కృష్ణ సుధాకర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వికాస్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ది శిక్షణా తరగతులు

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు వికాస్ సంస్థ చైర్మెన్ లక్ష్మారెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వేద ఐటీఐలో ఎన్ఎలేసి ఇండియా లిమిటెడ్ కంపెనీ(కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ) ఆర్థిక సహాయంతో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్, సర్వీసెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో పెరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి దృష్ట్యా ఇక్కడి యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి తరగతులు నిర్వహించి.. ఉద్యోగాల కోసం వారిని అర్హులుగా తీర్చిదిద్దాల్సిన అవసరముందన్నారు. వికాస్ ద్వారా అందించే సేవలను యువతీ యువకులు వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సీనియర్ కన్సల్టెంట్ శ్రీ సిదిఖ్, డిప్యూటీ డైరెక్టర్ సంతోష్ కుమార్, ఐటిఐ ప్రిన్సిపాల్ ఇర్ఫాన్, వికాస్ ట్రస్టీ నరసింహా రెడ్డి, కొత్తకాపు సురేందర్ రెడ్డి,నింగమ్ రామచంద్రారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.



వైద్య విద్యార్థిని ఆత్మహత్యాయత్నం కేసును సీబీఐకి అప్పగించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

సైఫ్ అనే సీనియర్ విద్యార్థి వేధింపులు.. మరోవైపు ఏసీపీ బోనాల కిషన్, కాకతీయ మెడికల్ కళాశాల హెచ్ఓడి, మరియు ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే వైద్య విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని..లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు ఆరోపించారు. ఈ కేసును వెంటనే సీబీఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. సీనియర్ విద్యార్థి సైఫ్ వేధిస్తున్నాడని.. ప్రీతి తన తండ్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే ఏసీపీ బోనాల కిషన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడన్నారు. కాగా ఏసీపీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. దీంతో మరోసారి ఆయనకు కూడా పంపించాడన్నారు. అయినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తన తండ్రి స్వయంగా ఆర్ఎస్ఐ కావడంతో పోలీసు భద్రత లభిస్తుందని ప్రీతి ఆశించినా.. కనీసం సహా కారం దొరకలేదన్నారు. దీంతో మనస్తానికి గురై ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆరోపించారు. వెంటనే సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,సంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు సురేష్ నాయక్, మెదక్ ప్రెసిడెంట్ రంజిత్ నాయక్, ప్రేమసింగ్, రాజు, పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న లోకేష్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్


మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన ధర్మరెడ్డి కుమారుడి వివాహ వేడుకలో యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల లోకేష్‌రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు జైపాల్ రెడ్డి, నరేష్ , బి.రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు ఆహ్వానం

నవతెలంగాణ-మెదక్‌రూరల్

మెదక్ జిల్లా ఆసుపత్రి, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయుటకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసూతి మరియు గైనకాలజీ, అనస్తియా, పీడియాట్రిక్, రేడియాలజీలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు మూడు పోస్టులకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఆయా కోర్సుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని ఎంపికైన వారికి నెలకు ఒక లక్ష రూపాయల వేతనం ఉంటుందన్నారు. అదేవిధంగా ఊపిరితిత్తులు, జనరల్ వైద్యులకు సంబంధించి రెండు పోస్టులు ఖాళీ ఉన్నాయన్నారు. వీటికి ఆయా కోర్సుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని, ఎంపికైన వారికీ నెలకు 80 వేల వేతనం ఇస్తారన్నారు. ఆసక్తి ఉండి అర్హత గల అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, అటెస్ట్ చేసిన రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, రెజ్యూమ్, దరఖాస్తుతో పాటు మార్చి 1న కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే వాక్‌ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారు మార్చి 31, 2023 వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అవసరం మేరకు సేవలు పొడిగిస్తారన్నారు.



నవతెలంగాణ 3

మెదక్

శనివారం 25 ఫిబ్రవరి 2023

మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గితే సహించేది లేదు

నవతెలంగాణ-న్యాల్‌కల్



పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గితే సహించేది లేదని ఎంఈఓ మారుతి రాథోడ్ అన్నారు. మండలంలోని రేజింతల్, మిర్జాపూర్ (బి) ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. ఎంతమంది విద్యార్థులు వస్తున్నారో అడిగి తెల్సుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా పిల్లలకు వడ్డించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏలా జరుగుతున్నాయో ఆరా తీశారు. ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కాగావెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారించాలని రాథోడ్ ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల హెచ్ఎం లాలయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.



సకాలంలో క్రాప్‌లోన్ రెన్యువల్ చేసుకోవాలి

నవతెలంగాణ-హవేళీఘనపూర్

రైతులు సకాలంలో క్రాప్‌లోన్ రెన్యువల్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారినాగ మాధురి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తొగిట గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. పంటలకు తెగుళ్ల సోకినప్పుడు వ్యవసాయ అధికారులను సంప్రదించిన తర్వాతనే మందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ సత్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, శ్యాంసుందర్ మనోహర్ రెడ్డి, సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-హవేళీఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మనబడిలో భాగంగా మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలోని కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక రమేష్, ఉప సర్పంచ్ బాలయ్య, పాఠశాల హెచ్ఎం బట్టి రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ దుకాణాల వేలం వాయిదా

నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ పట్టణ కేంద్రంలోని వాణిజ్య దుకాణాల వేలం అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని స్థానిక మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ ప్రకటనలో తెలిపారు. నేడు(శనివారం) వైస్రాయ్ గార్డెన్‌లో జరగాల్సిన బహిరంగ వేలం వాయిదా పడిందని, తదుపరివేలం తేదీలను మరలా ప్రకటిస్తామన్నారు. ఈ వేలానికి సంబంధించి 41 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.



పేదింటి వధువు వివాహానికి పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామానికి చెందిన కీర్తిశేషులు గంట ప్రమీల, కృష్ణ దంపతుల కూతురు రాజేశ్వరి వివాహానికి శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ తన వంతు సాయంగా శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు. అయితే పుస్తె మెట్టెలను వధువు కుటుంబ సభ్యులకు అందజేయాలని ఆవంచ సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు జక్కుల శ్రీనివాస్‌కు అందజేశారు. తల్లిదండ్రులు లేని పేదింటి వధువుకు పుస్తె మెట్టెలు అందజేసినందుకు బండారి గంగాధర్‌కు ఆవంచ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.



సంజీవ్‌నగర్‌లో ప్రజా గోస-బీజేపీ భరోసా

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ సంజీవనగర్‌లో శక్తి కేంద్ర ఇంచార్జ్ అశ్వంత్ ఆధ్వర్యంలో ప్రజా గోస బీజేపీ బరోసా కార్నర్ మీటింగ్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ హన్మంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రధాన మంత్రి ఇస్తున్న పథకాల గురించి వివరించారు. ఉచిత విద్య, వైద్యం బీజేపీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి కార్నర్ మీటింగ్ కో ఆర్డినేటర్ కొండపురం జగన్, పట్టణ అధ్యక్షులు రవిశంకర్, పట్టణ ఉప అధ్యక్షులు నాగారం సంతోష్, విక్రమ్ శంకర్, ఈశ్వరిరెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు, బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల

నవతెలంగాణ-పట్‌పల్లి

మండల కేంద్రమైన పట్‌పల్లిలో ఈనెల 26న దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కురుమ సంఘం నాయకులు మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం యూత్ సభ్యులు మండల యూత్ అధ్యక్షులు మహేష్, నియోజకవర్గ అధ్యక్షులు మల్లయ్య, యూత్ ఉపాధ్యక్షులు రాజు, యూత్ సభ్యులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనుల్లో వేగం పెంచాలి

నవతెలంగాణ-మెదక్‌రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి.. మార్చి నాటికి పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, మండల నోడల్ అధికారులు, ఎంఈఓలు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.30 లక్షల లోపు ఉన్న 256 కాంపోనెంట్ పనులు 80 శాతం మార్చి నాటికీ ఎట్టి పరిస్థితులలో పూర్తయ్యేలా చూడాలన్నారు. రూ.30 లక్షల నుంచి కోటి రూపాయలలోపు పనులకు సంబంధించి టెండర్ ద్వారా రాని పక్షంలో ఎస్ఎంసి తీర్మానంతో నామినేషన్ పద్ధతిన పనులు చేపట్టుటకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. ఎస్ఎంసి ద్వారా లేదా మంచి కాంట్రాక్టర్ ద్వారా వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. నిధుల కొరత లేదని, ప్రభుత్వం వద్ద 300 కోట్లు ఈ పథకం క్రింద సిద్ధంగా ఉన్నాయని అన్నారు. చేసిన పనులకు వెంట వెంటనే ఎం.బి రికార్డు చేసి ఎఫ్‌టిఓ పోర్టల్‌లో నమోదు చేసి కలెక్టర్ లాగిన్ కు పంపిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాబట్టి అధికారులు కుంటిసాకులు చెప్పకుండా నిబద్ధతతో పనిచేస్తూ నిరంతరాయంగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనులు పరుగు పెట్టించాలని హితవు చెప్పారు. మొదటి విడతగా చేపట్టిన 313 పాఠశాలలో 273 కాంపోనెంట్ పనులు వివిధ దశలలో ఉన్నాయని, నిర్మాణాలు పూరైన వాటికి ప్రభుత్వం నిర్దేశించిన స్పెసిఫికేషన్ మేరకు పెయింటింగ్ వేయాలని సూచించారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ అధికారులు కూడా ప్రతి రోజు నిర్మాణంలో ఉన్న పనుల నాణ్యత పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. ఉపాధి హామీ కింద మంజూరు ఇచ్చిన ప్రహరీలు, వంటగది, శౌచాలయాల వంటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, వారంలోగా చేసిన పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. సర్పంచులు ముందుకు రాని పక్షంలో కాంట్రాక్టర్ల ద్వారా పనులు మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. సమావేశాలు పెట్టి అలర్ట్ చేసినా.. పనులు నత్తనడకన సాగుతుండడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిర్దేశిత కాలంలో పూర్తికాకపోతే అందుకు డిప్యూటీ ఈఈలు, ఏఈలు పూర్తి భాద్యత వహించాలన్నారు. పాఠశాలలకు కావాల్సిన డ్యూయల్ డెస్క్, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని డీఈఓ రమేష్‌కుకు సూచించారు.

డైరెక్టర్ పదవి పోతుందనే అక్కసుతో ఆరోపణలు

- రామయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం

నవతెలంగాణ-రామాయంపేట

రామయంపేట పీఏసీఎస్‌లో డైరెక్టర్‌గా కొనసాగుతున్న దేవుని నర్సింలుపై.. ముగ్గురు పిల్లలు ఉన్నారని చేసిన ఫిర్యాదుతో, తన పదవి పోతుందనే ఆక్కసుతోనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని రామాయంపేట పిఏసి ఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గురువారం రోజున ఇద్దరు పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. రామయంపేట పిఏసిఎస్‌లో డైరెక్టర్‌గా ఉన్న దేవుని నర్సింలుపై.. బచ్చురాజ్‌పల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ సభ్యుడైన రమావత్ నరేందర్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం జిల్లా కోపరేటివ్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. పిఎస్‌సిఎస్‌లో డైరెక్టర్‌గా కొనసాగుతున్న దేవుని నరసింహులుకు ముగ్గురు పిల్లలు ఉన్నందున, అతని సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు విచారణ జరపగా, ముగ్గురు పిల్లలు ఉన్నారని తేలిందని, దీంతో నరసింహులుకు 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు అందినట్లు వివరించారు. ఈ నోటీసుతో నరసింహులు కోర్టుకు వెళ్లగా.. ఈనెల 28న తీర్పువచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఎలాగైనా తన పదవి పోతుందని భావించిన దేవుని నర్సింలు.. తానే ఫిర్యాదు చేసినట్లుగా భావించి, తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చంద్రం అన్నారు. నిజానికి గోనె సంచులు ఆర్డిఓ నుండి సివిల్ సప్లై ద్వారా సరఫరా చేస్తారన్నారు. గోనెసంచులను కొనడం గాని, అమ్మడం గాని పిఏసిఎస్ వారికి ఎలాంటి సంబంధం ఉండదన్నారు. మిగిలిన గోనె సంచులు కూడా పిఏసిఎస్ సీఈవో ద్వారా తిరిగి సివిల్ సప్లై వారికి పంపిస్తారన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ఈ విషయంలో చట్టపరంగా ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.70లక్షలు, ఎంపీ నిధులో భాగంగా రూ.10 లక్షలు మంజూరు కాగా.. వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, సర్పంచ్ తమన్నా గారి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వకుంట సొసైటీ చైర్మెన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. అడగగానే ఎన్ఆర్ఈజీఎస్ నిధులో భాగంగా గ్రామానికి 70 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించామన్నారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తున్న ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజల తరఫున వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డిని గ్రామ పాలకవర్గ సభ్యులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి నిరంతరము కృషి చేస్తూ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి నుంచి నిధులను మంజూరు చేచడం కోసం కృషి చేస్తున్న కొండల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రంగ పద్మ నర్సింలు,సెక్రెటరీ కవిత,వార్డు సభ్యులురాజేష్, జీడి మహేందర్ గౌడ్, బాల మల్లయ్య,శ్యామల, మాజీ సర్పంచ్ గన్నారం భవాని వెంకట గౌడ్,బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహులు, సంగు స్వామి, మావురం రాజు,అబ్దుల్ అజీజ్, ఆకుల మహేందర్, లక్ష్మణ్,నాగరాజు గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

జీవాలకు నట్టల నివారణ మందులు

నవతెలంగాణ-చేగుంట

గొర్రెలకు, మేకలకు నట్టలా నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలని సర్పంచ్ దోశల బాల నర్సు పేర్కొన్నారు. చేగుంట మండలం బి. కొండాపూర్, పులిమామిడి గ్రామల్లో శుక్రవారం వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెలకు, మేకలకు ఉచిత సామూహిక నట్టాల నివారణ మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు ఈ మందులు వాడటం వల్ల శరీర బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. మంద త్వరగా ఎదుగుతుందని, దీనివల్ల రైతుకి ఆర్థికంగా ఆదాయం వస్తుందన్నారు. గ్రామంలోని గొర్రెల కాపర్లు, రైతులు, జీవాలున్న ప్రతీ ఒక్కరూ నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వేయించాలన్నారు.



కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-వెల్దుర్తి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని హస్తాల్‌పూర్ రైతు వేదికలో వ్యవసాయ అధికారులతో పాటు రైతులకు పంట రుణాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. మాసాయిపేట మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ అధ్యక్షతన పంట రుణాల రకాలు గురించి రైతులకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ అవగాహన కల్పించారు. పంట రుణాలు రకాలు మరియు రెన్యువల్ చేసుకునే విధానం గురించి, కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సభ్యులు, ఏఈఓ రేవతి, సాయికుమార్, పాండు, విష్ణు, వెంకటేశం, ఎంపీటీసీ బాబు, రైతులు పాల్గొన్నారు.



నిజాంపేట : నస్కల్ రైతువేదికలో చెల్మెడ, నందగోకుల్, నగరం, రాంపూర్ రైతులకు వ్యవసాయశాఖ, ఏపీజీవీబీ బ్యాంకు అధి కారి ద్వారా వ్యవసాయ అంశాలపై చర్చించారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో ఎరువులు, చీడపీడల యాజ మాన్యం గురించి సహాయ వ్యవసాయ సంచాల కులు వసంత సుగుణ రైతులకు వివరించారు. అదేవిదంగా ఏపీ జివిబి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పంట రుణాలు, పునర ుద్ధరణ లు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఈవో గణేష్ , ఏపీజీ వీబీ ఫీల్డ్ ఆఫీసర్ మల్లేశం, సర్పంచ్ కవిత, కో ఆర్డినేటర్ విజయ్, నాతి లక్ష్మాగౌడ్, రైతులు జెల్ల లక్ష్మణ్, పాగల నగేష్, రాములు, దుభాసి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బీ.టీ రోడ్డు రెన్యువల్ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-మెదక్‌రూరల్



జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పిరియాడికల్ బీ.టి. రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో రోడ్లు, రహదారులు, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణ పనుల ప్రాతిని సమీక్షించారు. ఆర్అండ్‌బి శాఖ ద్వారా గత సంవత్సరం రూ.16 కోట్ల 71 లక్షల ఖర్చుతో 46.39 కిలోమీటర్ల బి.టి రోడ్డు పునరుద్ధరణకు చేపట్టిన 9 పనులను, ఈ ఆర్థిక సంవత్సరం రూ.47 కోట్ల 68 లక్షల వ్యయంతో 87 .51 కిలో మీటర్ల మేర రోడ్డు పునరుద్ధరణ చేపట్టిన 15 పనులకు సంబంధించి టెండర్లు పూర్తైన వాటికి వెంటనే పనులు చేపట్టాలని సూచించారు. టెండరు దశ, అగ్రిమెంట్ పూర్తి కానీ వాటిపై తగు చర్యలు తీసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. అందుకు అవసరమైన మెషినరీ అందుబాటులో ఉంచుకొని.. కూలీలకు ఎక్కువ పెట్టి నిర్ధారిత సమయంలోగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఆర్అండ్‌బి డిప్యూటీ ఈఈ వెంకటేశం, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లు క్రమబద్దీకరణ.. పట్టాల పంపిణీ

- పేదలకు మేలు చేసేందుకే 58, 59 జీ.ఓ
- ఎమ్మెల్యే మదన్ రెడ్డి ,మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కొన్నేండ్లుగా ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం 58 జీవో కింద ఇండ్లను క్రమబద్ధీకరించి సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నదని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి చేతుల మీదుగా పేదలకు శుక్రవారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలు కొన్నేండ్ల క్రితం ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకొని పట్టాలు పొందని వారికి రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసి పట్టా సర్టిఫికెట్లను ఇస్తున్నదన్నారు. 120 గజాల్లో ఉన్న పేదవారి ఇళ్లకు ఉచితంగానే సర్టిఫికెట్లు అందజేస్తుండగా 125 ఆపైన 150 గజాల స్థలంలో ఉన్న వారికి ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నర్సాపూర్ పట్టణంలో సుమారు 65 మంది పేదలకు క్రమబద్ధీకరణ సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ నయీముద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, తహసీల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ శేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి ,నాయకులు హబీబ్‌ఖాన్, జ్ఞానేశ్వర్, సాగర్ పాల్గొన్నారు.

హజ్రత్ షాహిద్ అల్లా ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మాల్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన హజ్రత్ షాహిద్ అల్లా ఉర్సు ఉత్సవాల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ నూరుల్లా హుసేని హసేని ఖాద్రి ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్‌లో ఎమ్మెల్యే పాల్గొని, ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉర్సు ఉత్సవాల్లో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. 195 ఏండ్ల నుంచి ఈ ఉత్సవాలు జరగడం గొప్ప విషయమన్నారు. దర్గా అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భక్తుల వీరప్ప, మాజీ జెడ్పిటిసి ముక్తార్ బాబా, మాజీ



కోఆప్షన్ జిల్లా అధ్యక్షులు సలీం యూసుఫ్, సిద్దన్న, మాణిక్యం, దుర్గయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్లతో తునికి ఆలయానికి రూ.55 లక్షల ఆదాయం



నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని తునికి నల్ల పోచమ్మ దేవాలయానికి టెండర్ల ద్వారా రూ. 55 లక్షల ఆదాయం వచ్చినట్టు ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. ఆలయం వద్ద ఉన్న నాలుగు షాపులు, కొబ్బరికాయలు అమ్మకం, వెహికల్ పార్కింగ్ కు సంబంధించి శుక్రవారం వేలంపాట నిర్వహించారు. కౌడిపల్లి, చిలప్ చెడు, నర్సాపూర్ మండలాలకు చెందిన వారితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు వేలంపాటలో పాల్గొన్నారు. పోటీ ఎక్కువగా ఉండడంతో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు వెంకటేశం గౌడ్ రూ.28 లక్షలకు పాడి దక్కించుకున్నారు.ఒకటో నెంబర్ షాప్‌ను శ్రీకాంత్ రూ.7.50 లక్షలకు, రెండో నెంబర్ షాపును మధుసూదన్ గౌడ్ రూ. 7.65 లక్షలకు, మూడో నెంబర్ షాపును శ్రీనివాస్ 6.50 లక్షలకు, నాలుగో నెంబర్ షాపును మధు గౌడ్ 3.85 లక్షలకు, వెహికల్ పార్కింగ్ ను మధు 15 వేలకు దక్కించు కున్నారు. దేవాదాయశాఖ సూపరింటెంట్ శివరాజ్, తునికి ఆలయ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్‌లు గోపాల్ రెడ్డి, సాయగౌడ్, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్‌వేలంపాటదారులు పాల్గొన్నారు.

టెంట్ హౌస్ షాప్ నిర్వాహకులు వాగ్వాదం..

టెండర్ల ప్రక్రియలో భాగంగా టెంట్ హౌస్ కి సంబంధించిన ఎనిమిది మంది తునికి గ్రామస్తులు దేవాదాయ శాఖ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఆలయం వద్ద ఆలయానికి సంబంధించిన భూమి లేకపోవడంతో టెంట్ హౌస్ టెండర్లను ఆపివేయాన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా టెండర్లు జరపకుండా చూడాలన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హవేళీఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొచ్చేరువు తాండా గ్రామపంచాయతీలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తారాబాయి జెమ్లు నాయక్, ఎంపీడీవో శ్రీరామ్, పంచాయతీ కార్యదర్శి కవిత, బీఆర్ఎస్ మండల నాయకులు శీను నాయక్, రంజా నాయక్, రమేష్ నాయక్,



కంటి వెలుగు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



పెళ్లి వేడుకలకు హాజరైన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం రెడ్డిపల్లి కాలనీకి చెందిన గర్దాస్ అనిత కాంతారావు ల కూతురు శ్రావణి, క్రాంతి కుమార్ ల వివాహం చేగుంట ఎస్ఎల్‌వీఎన్ మైనంపల్లి గార్డెన్స్‌లో శుక్రవారం వివాహ వేడుకలు జరిగాయి, ఈ వివాహ వేడుకలకు చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, పిఏసిఎస్ డైరెక్టర్ అయితే రఘురాం, వార్డు సభ్యులు మహేష్, నాయకులు సురేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ-హవేళీఘనపూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పిడుగు రాములు కుమారుడు అభినయ్, అక్షయల వివాహం శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలోఎంపీపీ శేరి నారాయణ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు బూరుగుపల్లి ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి, రాజిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాములు, లక్ష్మణ్, భవేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల ఆకస్మికంగా తనిఖీ డీఈఓ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, నర్మెట , అప్పలాయ చెరువు, జేపీ తండా పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకం ద్వారా నిర్మిస్తున్న పాఠశాల పనులను పరిశీలించారు. దర్గపల్లి, బద్దిపడగ, సిద్దన్నపేట, ఆరెపల్లి, గట్ల మల్యాల, ఖాతా, రాజగోపాల్ పేట పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థులను సన్నద్ధం చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

గత నాలుగు సంవత్సరాలకొకసారి అమలు చేయాల్సిన పీఆర్సీని ప్రభుత్వం, యాజమాన్యం అమలు చేయకుండా తమను నిర్లక్ష్యానికి గురి చేస్తుందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భద్రయ్య, కన్వీనర్ గంగాధర్, జాయింట్ సెక్రెటరీ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పవర్ జేఏసీ పిలుపులో భాగంగా సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు విద్యుత్ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జేఏసీ ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపును విజయవంతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, పండరి, బాలకిషన్, స్వామి దాసు, శ్రీధర్ రెడ్డి, కాజా, లిమేశ్ పాల్గొన్నారు.

కుకునూరుపల్లి పీహెచ్‌సీకి అంబులెన్స్ మంజూరు చేయండి



నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని రైతుబంధు సమితి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ మంత్రి హరీష్ రావును కోరారు. శుక్రవారం మంత్రిని కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. కుకునూరు పల్లి పీహెచ్సీకి అంబులెన్స్ లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఇక్కడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రాజీవ్ రహదారిపై ఉండడం తరచూ ప్రమాదాలు జరగడంతో ప్రమాదాల బారిన పడిన వారికి తొందరగా చికిత్స అందించే వారమవుతామని తెలిపారు. దాంతో మంత్రి సానుకూలంగా స్పందించినట్లు దేవి రవీందర్ పేర్కొన్నారు.

కొండపాక జూనియర్ కళాశాల ఎన్ఎస్‌యూఐ కార్యవర్గం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. మండల ఇన్చార్జి కొంచెం రవి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పడింది. అధ్యక్షులుగా ఎం నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫారూఖ్, ఉపాధ్యక్షులుగా బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా భార్గవి, రేఖ కమిటీ సభ్యులుగా నర్సింగరావు, శ్రావ్య, కార్తీక్, అరవింద్, మీన, శ్రీకర్, పవన్, రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఎన్ఎస్‌యూఐ ముందు ఉంటుందన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం అంకిరెడ్డిపల్లిలో శుక్రవారం ఈజీఎస్ కింద మంజూరైన సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ రాగల సుగుణ ఈజీఎస్ స్టేట్ కౌన్సిలింగ్ డైరెక్టర్ కోల సద్గుణతో కలిసి ప్రారంభించారు. రూ.10 లక్షలతో ఈ రోడ్డు పనులను చేపట్టనున్నట్టు ఎంపీపీ తెలిపారు. సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావుల సహకారంతో అభివృద్ధి జరుగుతుం దన్నారు. సర్పంచ్ లావణ్య నరసింహులు, ఉప సర్పంచ్ నరసింగరావు, నాయకులు ఐలయ్య, తిరుపతి తదితరులు ఉన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డీఎల్పీఓ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం డీఎల్పీఓ రాజీవ్ కుమార్ సందర్శించారు. అనంతరం సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డితో కలిసి డీఎల్పీఓ నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎంపీటీసీ మల్లేశం,ఎంపీఓ విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

గృహప్రవేశానికి నాయకుల హాజరు



నవతెలంగాణ-మర్కుక్

వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్ నూతన గృహప్రవేశానికి బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయదేవ్ పూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్ ,,మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, గజ్వేల్ 19వ కౌన్సిలర్ గుంటుక రాజు ,మండల యువజన ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకిషన్, తదితరులున్నారు.

హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-కొండపాక

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. కుకునూరుపల్లిలో శుక్రవారం శక్తి కార్నర్ సమావేశం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. అబద్ధాలతో మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ధరణి ప్రవేశపెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, గౌరారం కృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ హబ్‌గా సిద్దిపేట

- త్వరలో సిద్దిపేటకు భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు
- పట్టణ బ్యాంకు కాలనీలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి హరీశ్ రావు





నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట పట్టణం అన్నీ రంగాల్లో ఒక బ్రాండ్‌గా నిలిచిందని, వ్యాపార, వాణిజ్య, విద్య, క్రీడా, సేవ, ఆరోగ్య, ఆహ్లాదకర, ఆధ్యాత్మికంగా పురోగతి చెందిందని, ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ హబ్‌గా సిద్దిపేట మారిందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. పట్టణంలోని 4వ వార్డులోని బ్యాంకు కాలనీలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవన నిర్మాణ పనులకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ సూర్యచంద్ర తేజతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా కాళేశ్వరం ద్వారా గోదారి నీటి వసతి వచ్చిందని, త్వరలో రైల్వే సౌకర్యం రానున్నదని, త్వరలో ప్రముఖ కోకాకోలా కంపనీ కొండ పోచమ్మ సాగర్ వద్ద భారీ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నదని తెలిపారు. అదేవిధంగా దక్షిణ భారత దేశంలో అతి పెద్ద ఫుడ్ ప్రాసెసింగ్ రైస్ మిల్లు వర్గల్ లో రానున్నదని పేర్కొన్నారు. బెజ్జంకి దాచారం వద్ద భారీ గ్రానైట్ ఫ్యాక్టరీ రానున్నదని, ఇప్పటికే డీఎక్స్ఎన్ వచ్చిందని.. ఇలా అన్ని రకాల పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత కోసం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెట్విన్, న్యాక్, ఎల్అండ్ టీ, యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఇచ్చే శిక్షణలు పొంది యువత స్వయం ఉపాధి, ఉద్యోగ కల్పన దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. శిక్షణ, సర్టిఫికేట్‌తోపాటు రుణాలు సైతం మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. శిక్షణ-ఉపాధి రెండు ఒకేచోట లభిస్తున్నాయని, మొదటి శిక్షణ పొందిన బ్యాచ్ ఇతరులకు ప్రేరణగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ బ్యాంకు కాలనీలో ఇప్పటికే ఎస్‌బీఐ, ఏపీజీవీబీ రీజనల్ బ్యాంకులు వచ్చాయని, యూనియన్ బ్యాంకు రీజనల్ కార్యాలయం కూడా తేవాలని బ్యాంకర్లను మంత్రి కోరారు. జిల్లాలో 140 బ్యాంకులు ఉన్నాయని, సిద్దిపేట పట్టణంలో 30 బ్యాంకులు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ప్రతియేటా 11 వేల కోట్ల రూపాయల బిజినెస్ బ్యాంకుల ద్వారా జరుగుతున్నదని వ్యాపార, వాణిజ్య కేంద్రంగా సిద్దిపేట నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల-రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొండం కవిత-సంపత్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యుడు పాల సాయిరాం, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్, సిద్దిపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ సత్యం, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ విశిష్టమైనది

నవతెలంగాణ-నంగునూరు

శంభూ దేవుడి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ చాలా విశిష్టమైనదని, వంద కొత్త దేవాలయాలతో సమానమని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో శంభూ దేవాలయ పునర్నిర్మాణం పనుల శంకుస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవ వేడుకల్లో మంత్రి హాజరయ్యారు. ఆలయ అర్చకులు సీతారామ శర్మ మంత్రికి ఆహ్వానించి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ శివుని ఆశీస్సులతో శంభూ దేవాలయంలో మహాశివరాత్రి నాడు శత చండీ యాగాన్ని జరుపుకుందామని పేర్కొన్నారు. వెయ్యి ఏళ్ల సంకల్పంతో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన యాగంలో పాల్గొని శంభూ దేవుడి ఆశీస్సులు పొందినట్లు మంత్రి తెలిపారు. దేవాలయాల వెయ్యేండ్ల చరిత్ర కలిగిన శంభూ దేవాలయాన్ని పునరుద్ధరణ చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మళ్లీ మహా శివరాత్రి పండుగ నాటికి ఈ దేవాలయాన్ని వేగంగా పూర్తి చేసుకుందామని మంత్రి తెలిపారు. పాలమాకుల గ్రామంలోని రేణుకా మాత ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం ఫంక్షన్ హాల్ ను మంత్రి ప్రారంభించారు.అనంతరం కొండంరాజ్ పల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీదేవి భూదేవి సమేత నాభిశీల సీతాల దేవి బొడ్రాయి, దుర్గామాత మొదటి వార్షికోత్సవం, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో మంత్రి హరీశ్ రావు పాల్గొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఘణపూర్ గ్రామంలో కనక దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి,సొసైటీ చైర్మన్ లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి,కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి,బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, ఆయా గ్రామాల సర్పంచ్ లు పంగ కుమార్, నారోజు విజయ లక్ష్మీ బ్రహ్మాచారి, బత్తుల రజిత తిరుపతి, యంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖ అధికారులు, బీఆర్ఎస్ అనుబంధ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కులవృత్తులకు సమాన ప్రాధాన్యత

కర్నాల్‌పల్లి ఈత వనం పరిశీలించిన మంత్రి, ఎంపీ

నవతెలంగాణ- చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులను సమానంగా చూస్తుందని, అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని స్పోర్ట్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. చేగుంట మండలం కర్నాల్ పల్లి శ్రీ రేణుక దేవాలయం ఆలయ ప్రాంగణంలో గౌడ సంఘం నాయకులు పెంచుతున్న ఈత వనాన్ని శుక్రవారం రాత్రి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులను కాపాడుకొంటుందని, చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి ఈత వనం ఆదర్శమన్నారు. హరితహారంలో భాగంగా నాటిన ఈత చెట్లు పెంచుకుంటున్నామని గౌడ సోదరులను ఆదుకునేందుకు నీరపాలసీ తెచ్చామన్నారు. హరితహారంలో భాగంగా నాలుగు కోట్ల 20 లక్షల ఈతమొక్కలను పెంచాం అని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో కుల వృత్తులను అవమానపరుస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి బాటలో ముందంజలో ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు కాలువల ద్వారా నీరు, ఉచిత కరెంటు, రైతు బంధు, అకాల మరణం చేత మరణిస్తే ఐదు లక్షల రూపాయలతో రైతు భీమా ద్వారా ఆదుకుంటున్నారని, ఈ పథకం బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ లేదని వారన్నారు. జడ్పిటిసి శ్రీనివాస్, గౌడ జన హక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, సెక్రటరీ రాగుల సిద్దిరాములు గౌడ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆకుల మల్లేశం గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంగీతం నరస గౌడ్, కార్యదర్శి బి. కిషన్ గౌడ్, రేణుక దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ రామ గౌడ్, వైస్ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, ఎల్లా గౌడ్, యాద గౌడ్ పాల్గొన్నారు.



కళ్లల్లో వెలుగు నింపడానికి కంటి వెలుగు





నవతెలంగాణ-మర్కుక్

మసక బారిన కళ్లల్లో వెలుగు నిలపడానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం ప్రసాద్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, ఆత్మ కమిటి డైరెక్టర్ జంపల్లి శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం శిబిరాన్ని డిఎల్పీవో వేదవతి ఎంపీవో ప్రవీణ్ ,ఎంపీవో రాజలింగం తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనలక్ష్మి కృష్ణ,కోఆప్షన్ సభ్యులు బూడిద చంద్రమౌళి గౌడ్, డా.అశాజ్యోతి, డిఈవో గణేష్,సిసి రమేశ్,వార్డు సభ్యులు బోనబాయి,పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శ్రీరాం థశరత, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఎఎన్ఎమ్ స్వప్న, అశావర్కలు లక్ష్మీ బాయి,వివోఏ దీప,కవిత, తదితరులున్నారు.

నవ తెలంగాణ ములుగు: ములుగు మండలం మామిడాల గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి, డాక్టర్ అలేఖ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిపుణులు కళ్యాణి, డీఈవో దైవదానం, ఏఎన్ఎంలు మీనా, రమాదేవి, ప్రమీల ఆశాలు ముక్కెర ప్రవీణ, అనిత,మంగ, రేణుక అంజలి, లలిత, భారతి, ధనలక్ష్మి, అశ్విని, లలిత, ఎంపీహెచ్ఏ మేల్ వెంకట రాములు, సుపెర్వైజర్ భువనేశ్వర్ , పి హెచ్ సి డాక్టర్ దీప్తి పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

గట్లమల్యాల ఉద్యోగుల సంఘం (గేమ) ఆధ్వర్యంలో నిరుపేద వధువైన పుల్లూరి రేణుకకు రూ.5,116 ఆర్థిక సహాయం అందించారు. గట్లమల్యాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లూరి బుచ్చయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు.కొంత కాలం క్రితం పుల్లూరి బుచ్చయ్య దంపతులు అనారోగ్యంతో మరణించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నోముల లింగం, ఉపాధ్యక్షుడు చిలుక వెంకటయ్య,ప్రధానకార్యదర్శి తిప్పని రవి, కోశాధికారి మోర గణేష్,ప్రధానోపాధ్యాయులు పోగుల అశోక్,గ్రామస్తులు బంటు బాబు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వాహనాల తనిఖీలో అపస్మృతి





నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో వెల్దుర్తి పోలీసులు శుక్రవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చిన్న శంకరంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యాట సాయిరాం(25) వెల్దుర్తికి వచ్చాడు. పని ముగించుకొని మద్యం సేవించి సొంత గ్రామమైన కొండాపూర్ బయలుదేరుతున్న క్రమంలో ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి తన బైక్‌ను అల్లంత దూరంలో ఆపాడు. పోలీసుల వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగినట్లు పోలీసులు తెలిపారు అనంతరం పక్కనే ఉన్న 11 కేవీలైన్ స్తంభాన్ని ఎక్కే ప్రయత్నం చేయగా కిందికి లాగి పోలీసులు కొట్టారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అనంతరం పోలీసులు వారి పనుల్లో నిమగ్నమై ఉండగా మరోసారి పరిగెత్తుకుంటూ వెళ్లి అదే స్తంభం ఎక్కి కరెంటు లైన్ వైర్లను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. కింద పడ్డ యాట సాయిరాంను హుటా హుటిన తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. గతంలో కూడా బాగా తాగి చిన్న శంకరంపేట మండల పరిధిలో పద్మ రాయిని గుట్ట వద్ద కూడా ఇదే రకంగా కరెంటు స్తంభం ఎక్కి హల్‌చల్ చేసినట్లు తెలిపారు.

వెంకటాపూర్‌లో స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా పవన్ కుమార్, మండల విద్యాధికారిగా అక్షిత్ గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా అశ్విత, ఉపాధ్యాయులుగా పవన్ కుమార్, ప్రదీప్ కుమార్, విజయ్, కీర్తన, అనూష, వర్షలు వ్యవహరించారు. ఈ స్వయంపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట నర్సా రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, దయానంద రాజు, రజినీకాంత్, శ్రీశైలం, యాస్మిన్ బేగం లు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కోటి రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల లింగరాజు పల్లి లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు గా తమ బాధ్యతలను నిర్వర్తించడం జరిగింది. చాలా ఉత్సాహంగా తరగతులకు విద్యార్థులు పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విధులు ఎం.నికిత హెడ్మాస్టర్ గా డి.సందీప్ పిఈటి. సాత్విక్ ,హర్షిత్ ఉపాధ్యాయులుగా హారిక, కృపాకర్, అంకిత ,మేఘన, రుచిత, మాటినా నిర్వర్తించారు.

పత్తి పొలాల పరిశీలన



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నరసన్నపేట గ్రామంలో యాసంగిలో ప్రయోగాత్మకంగా వేసిన పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట పూత, కాయలు బాగా ఉన్నాయి అని తెలిపారు. గత వానాకాలం వేసిన అధిక సాంద్రత పద్ధతిలో రైతులకు మంచి దిగుబడులు రావడంతో, యాసంగిలో పత్తి పంటలను రైతులు సాగు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ది కుటుంబ పాలన.. మోడీది ప్రజల పాలన



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

'కేసీఆర్‌ది కుటుంబ పరిపాలన. మోడీది ప్రజల పరిపాలన' అని బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మోత్కు బుగ్గ రాజేశం ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న కేసీఆర్ అవినీతి అహంకార పాలన గద్దె దించడమే లక్ష్యంగా బిజెపి గల్లి గల్లికి గడపగడపకు కమలం అనే నినాదంతో జనాల్లోకి వెళ్లాలని సూచించారు. నారాయణరావుపేటలో అభివృద్ధి పథకాలు సామాన్య ప్రజానీకానికి ఏం జరగలేదని, రోడ్డు వెడల్పు లో భాగంగా పేద ప్రజల ఇండ్లు కూలిపోతే ఇప్పటివరకు వారికి సరైన ఆర్థిక సహాయం అందలేకపోవడం బాధాకరమని అన్నారు.20 కోట్లతో మంజూరైన గురుకుల కాలేజీ ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా దానిపై ఆలోచించకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూస్తూ పబ్బం గడుపుతున్నారు. ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయే విధంగా భారతదేశాన్ని ముందడుగు వేస్తుంది అంటే మోడీ ఆలోచన పేద ప్రజలకు మేలు చేసే ఆలోచన తత్వం అన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రుద్రోజ్ శివకుమార్ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బాబు రెడ్డి బీజేవైఎం యూత్ అధ్యక్షులు అచ్యుత్ రెడ్డి ,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు లతా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దేవరాజు, గంగాధర్. బాలరాజ్, ఎల్లం, రవి చారి రాజు, స్వరూప, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొనసాగుతున్న ప్రజా గోస బీజేపీ భరోసా సమావేశాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని రాజ గోపాల్ పేట, పాలమాకుల, బద్దిపడగ గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా గోస- బీజేపీ భరోసాలో భాగంగా శక్తి కేంద్రాల్లో కార్నర్ సమావేశాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సొప్పదండి విద్యాసాగర్,ఉడుత మల్లేశం యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన ఉచిత రేషన్,ఉచిత వ్యాక్సిన్,ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ వంటి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కేసీఆర్ చేసిన మోసాలు, ఇచ్చిన వాగ్దానాలు,రుణమాఫీ, దళితబంధు, డబుల్ బెడ్ రూం, ఇంటికో ఉద్యోగం వంటి ప్రజల ముందు ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వాసర యదమల్లు, పేరాలా తిరుపతి రావు,గోవిందరం నారాయణ, కుందేళ్ల సత్యం, రమేష్ ,నర్సింలు,శ్రీనివాస్,కృష్ణ, బండి సతీష్, రత్నాకర్ రెడ్డి ,ప్రతాప్,గిరి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట పాత్రలను అందజేత



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని సర్పంచుల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు దాత నాగారం మాజీ వార్డు సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ సహకారంతో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా వంట పాత్రలను అందజేశారు. ఉపాధ్యాయులు మల్లేశం, ఇబ్రహీం, కనకరావు, వెంకటేష్, కవిత, పద్మజా, విద్యార్థులు,మధ్యాహ్న బోజన కార్మికురాలు బాల్ లక్ష్మీ ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో కరెంటు ఉద్యోగస్తుల నిరసన



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో ని టి ఎస్ పి ఈ జెఎసి పిలుపు మేరకు శుక్రవారం దౌల్తాబాద్ సెక్షన్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనం తరం విలేకరుల సమావేశంలో టీఎ స్పీఈ జేఏసీ జిల్లా నాయకులు రామగౌనిరవి కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రభుత్వం గొడ్డు చాకిరీ చేయించుకోవడం తప్ప పనికి తగిలిన వేతనాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. వెంటనే మాకు న్యాయబద్ధగా రావలసిన 2022 పి ఆర్ సి నీ, ఆర్టిసన్ కు కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి నిరసన రూపంలో విధులు నిర్వహిస్తున్న కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీరింగ్ లక్ష్మణ్.ఎల్లయ్యకిష్టయ్య, రాజేశం, మహిపాల్ రెడ్డి,అజయ్, రాకేష్, సురేష్, రాజశేఖర్, అంజాద్, దేవేందర్ గౌడ్ల తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ఎంపీడీవో సుజాత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్ను వసూలను పూర్తి చేయాలని, ప్రతీ నర్సరీలలో మొక్కలు ఎండకుండా నెట్టును ఏర్పాటు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య 50శాతం తగ్గకుండా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజ్ కుమార్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని హంగిర్గ(బి) గ్రామానికి చెందిన శేరికర్ బీమ్ రావు నూతన గృహ ప్రవేశ వేడుక శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేకర్ రెడ్డి పాల్గొని బీమ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి, మనోహర్ సర్పంచ్, కాశీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన సంగారెడ్డి రాజంపేలో శుక్రవారం జరిగింది. పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. రాజంపేటకు చెందిన హెచ్‌ఎండబ్ల్యూఎస్ రిటైర్డ్ ఉద్యోగి చంద్రమౌళి(62) గురువారం రాత్రి 12.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరగి రాలేదు. దీంతో బాధితుడి భార్య భారతి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని.. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 08455-276333, 8712656718 నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరావాలి



నవతెలంగాణ-రాయికోడు

జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా కురుమ సంఘం కార్యదర్శి మల్లేశం కురుమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, దాస్య విముక్తి కోసం సామాన్యుడు దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం అందరికీ ఆదర్శనీయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి తొలితరం ఉద్యమకారుడైన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

గగన్‌యాన్‌లో కీలక మలుపు

- సిమ్యులేటేడ్ క్రూ మాడ్యూల్ అందించిన మంజీరా మిషన్ బిల్డర్స్
- త్వరలోనే ప్రయోగ పరీక్షలు
- 2024 లో గగన్ యాన్ ప్రాజెక్టులో భాగంగా తయారీ
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇస్రో చైర్మన్ సోమనాథ్
- హాజరైన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ చైర్మన్ ఉన్నికృష్ణన్



నవతెలంగాణ - పటాన్‌చెరు

అంతరిక్ష రంగంలో అద్భుతాలు సృష్టిస్తున్న ఇస్రో సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న గగన్ యాన్ ప్రాజెక్టులో కీలక మలుపునకు నాంది పడింది. భూమి నుండి అంతరిక్షానికి, అంతరిక్షం నుండి భూమికి వ్యోమగాములను తీసుకుని వెళ్లి, తీసుకొని వచ్చే సిమ్యులేటెడ్ క్రూ మాడ్యూల్ ను పటాన్‌చెరు పట్టణ శివారులోని మంజీరా మిషన్ బిల్డర్స్ తయారుచేసి, ఇస్రో సంస్థకు అందించింది. ఈ మేరకు శుక్రవారం పరిశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాడ్యూల్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ చైర్మన్ ఉన్నికృష్ణన్‌లు మాట్లాడుతూ 2024 లో నిర్వహించనున్న గగన్ యాన్ ప్రాజెక్టులో భాగంగా దీనిని తయారు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యోమగాములు తప్పించుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. త్వరలోనే నిర్వహించే ప్రయోగ పరీక్షల్లో దీనిని ప్రయోగించి, పరీక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం దీనిని శాటిలైట్ లాంచ్ వెహికల్ లో అమర్చడం జరుగుతుందని తెలిపారు. మంజీరా మిషన్ బిల్డర్స్ ఎండి సాయి ప్రకాష్ మాట్లాడుతూ భారత అంతరిక్ష రంగంలో మైలురాయిగా నిలిచిపోనున్న గగన్‌యాన్ ప్రాజెక్టులో సిమ్యులేటేడ్ క్రూ మాడ్యూల్ తయారీకి తమ పరిశ్రమను ఎంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇస్రో, డిఆర్డిఓ, తదితర సంస్థలకు వివిధ పరికరాలను తయారు చేసి అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇస్రో ప్రతినిధులు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు హుస్నాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు నేడు(శనివారం) హుస్నాబాద్ మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు. హుస్నాబాద్ మండలంలోని మీర్జాపుర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కోహెడ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ భవన సముదాయం, సిసి రోడ్డు నిర్మాణం, పల్లెప్రకృతి వనం ప్రారంభిస్తారన్నారు. ప్యాక్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.



పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-పటాన్‌చెరు

పాత కక్షలతో ఒకరిని హత్య చేసి అనంతరం కుంటలో పడేసిన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్డారం గ్రామానికి చెందిన శంకర్, అతని కుటుంబ సభ్యులు కలిసి అదే గ్రామానికి అల్లుడైన రాజంపేట సంగారెడ్డికి చెందిన రాజు(28)ను మేనమామ మల్లేశంతో గురువారం రాత్రి రాజంపేట నుంచి పిలిపించారు. శుక్రవారం తెల్లవారుజామున గ్రామ శివారులో కట్టెలతో కొట్టి దారుణంగా హత్య చేశారు. అనంతరం గ్రామ శివారులో గల దిబ్బకుంటలో పడేశారు. సమాచారం అందు కున్న పటాన్చెరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతుడిని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని పట్టణంలోని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. మృతుడి మేనమామ మల్లేశం ఫిర్యాదు మేరకు సీఐ వేణుగోపాల్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కా గా నిందితులంతా పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు






నవతెలంగాణ-జిన్నారం

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితిలో చేరుతున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామానికి చెందిన సీత అరవింద్ యాదవ్, సీత సందీప్ యాదవ్, గొర్ల అనిల్ యాదవ్, దుబ్బాక రవి యాదవ్, గొర్ల రాజు, గొర్ల తరుణ్ల బృందం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే జీఎంఆర్ పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం అందిస్తామని తెలిపారు. కార్యకర్తలను కుటుంబ సభ్యుల చూసుకుని ఏకైక పార్టీ భారత రాష్ట్ర సమితి అని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ గడపకడపకు చేరవేయాలని సూచించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాయికోటి రాజేష్,పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు

5 లక్షల రైతు బీమా అందజేసిన ఎమ్మెల్యే ...

జన్నారం మండలం జంగంపేట గ్రామానికి చెందిన రైతు శేరికారి పద్మారెడ్డి డిసెంబర్ 2022 లో మరణించాడు. కాగా రైతు బీమా పథకం కింద ఎమ్మెల్యే జీఎంఆర్ ఐదు లక్షల డీడీని మృతుని భార్య శేరికారి సుగుణకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బీమా పథకం నేడు దేశానికి ఆదర్శవంతమైన పథకం అని అభి వర్ణించారు .జగంపేట పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జంగంపేట గ్రామ సర్పంచ్ జోగు వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు శంకరప్ప దుర్గయ్య, నర్సారెడ్డి, నర్సింలు బీఆర్ఎస్ నాయకులు రాజేష్ పాల్గొన్నారు.



మామిడ్గి ఏఈఓగా నవీన్ కుమార్‌నే తిరిగి రప్పించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మామిడ్గి గ్రామానికి గతంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)గా పనిచేసిన నవీన్ కుమార్ ఇటీవలే బదిలీపై మరో ప్రాంతానికి వెళ్లారు. అయితే నవీన్ కుమార్‌ను తిరిగి తమ గ్రామానికే రప్పించాలని మామిడ్గి గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు ఈ మధ్యనే రైతులందరూ సంతకాలు చేసి.. జిల్లా వ్యవసాయాధికారికి వినతిపత్రం కూడా అందజేశారు. నవీన్ కుమార్ ఏఈఓగా ఇక్కడి విధులు నిర్వహించినప్పుడు తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. సలహాలు సూచనలు ఇచ్చేవారని గుర్తు చేస్తున్నారు. ఆయన బదిలీపై వెళ్లడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. ఎలాగైన ఆయన్ను తిరిగి మా గ్రామానికే రప్పించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు. కలెక్టర్ స్పందించి.. నవీన్ కుమార్‌ను మామిడ్గి ఏఈఓగా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ





నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పలు గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి, వెటర్నరీ డాక్టర్ సంతోష్‌తో కలిసి జీవాలకు నట్టల నివారణ మందులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకానికి ప్రోత్సాహం అందిస్తున్న దనాన్నరు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతార సాయి కుమార్, గ్రామాధ్యక్షుడు మ్యాథరి మానయ్య, వెటర్నరీ హాస్పి టల్ సిబ్బంది, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులు వేయించాలని పశు వైద్యులు అజింక్య రైతులకు సూచించారు. శుక్రవారం ముంగి, మిర్జాపూర్ (ఎన్), హదన్నూర్ గ్రామాల్లో మేకలు, గొర్రెలకు ఈ మందును వేశారు. ప్రభు త్వం ఉచితంగా ఈ మందును పంపిణీ చేయిస్తున్నదని.. జీవాల కాపరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట-ఎల్కతుర్తి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా కల్వర్టుల నిర్మాణానికి తీసిన గుంతల్లో పడి మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యం.డీ.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయకుండా ప్రమాదాలకు కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వారికి రూ.50.000 చొప్పున మృతి చెందిన కుటుంబానికి పదిలక్షల నష్టపరిహారం ఇప్పించాలన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి: ఎంపీ

నవ తెలంగాణ-మిరుదొడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవంతో పాటు ముదిరాజ్ భవన నిర్మాణానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి భూమి పూజ చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు ,ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, పుష్ప భాగులు, శ్రీనివాస్ , రాములు ఎంపీటీసీ శ్రీనివాసు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందును వేయించుకోవాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గొర్రెలకు నట్టల నివారణ మందు వేయించాలని తూప్రాన్ మండల అసిస్టెంట్ పశువైద్యాధికారి లింగమూర్తి, ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్‌లు పేర్కొన్నా రు. తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో ఉచిత నట్టల నివారణ క్యాంపును శుక్రవారం ఏర్పాటు చేశారు. మల్కాపూర్ గ్రామంలో సుమారు 1600 వరకు గొర్రెలు ఉన్నట్టు పశు వైద్యాధికారులు తెలిపారు. ప్రతి ఒక్క రైతు గొర్రెలకు తప్పని సరిగా మందును వేయించాలని5 సూచించారు. ఉచిత మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె నవీన్‌యాదవ్, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, గోపాలమిత్ర పల్లెపాటి అశోక్, మానస పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో వెటుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



నిరుపేద ప్రజల కళ్ళలో ఆనందం నింపడాలనికి వారి కళ్ళలో ఎలాంటి లోపాలు లేకుండా నివారించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్టు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని గత 25 రోజులుగా రాష్ట్ర వ్యాపితంగా 51 లక్షల పరీక్షలు జరిగాయని తెలిపారు. గజ్వెల్ నియోజక వర్గంలో సుమారు 44 వేల మంది ప్రజలు కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా కంటి అద్దాలను పొందారని తెలిపారు. భారత దేశంలో ఎక్కడా లేని విదంగా రాష్ట్రంలోని నిరుపేదలకు కంటి సమస్యల నివారణ కోసం కంటి వెలుగు ద్వార వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీటీసి బసన్నగారి రాణి సత్యనారాయణగౌడ్, ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్‌యాదవ్, మండల రైతు బందు కోఆర్డినేటర్ గొల్లపల్లి సురెందర్‌రెడ్డి, సర్పంచ్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేద వధువుకు పుస్తె మట్టెల అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన మంకొల్ల యాదమ్మ-మైసయ్య కూతురు శైలజ వివాహాన్ని గ్రామానికి చెందిన పే బ్యాక్ టు ద సొసైటీ సహకారంతో ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు శుక్రవారం పంపిణీ చేశారు. పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో సహాయం చేయడం ఎంతో గర్వంగా ఉందని పే బ్యాక్ టు సొసైటీ సభ్యులు బిక్షపతి, కృష్ణ, పరశురామ్, నరసింహులు తెలిపారు.

ప్రొటోకాల్ పాటించకపోవడం సిగ్గుచేటు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో అధికార పార్టీ నాయకులు ప్రోటోకాల్ పాటించకపోవడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా నాయకులు బిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామపంచాయతీ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీని ప్రారంభించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు నినాదాలు చేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం వద్ద బిఆర్ఎస్, బిజెపి నాయకుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకపోవడంపై



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామపంచాయతీని ప్రారంభించేందుకు రావడంతో బిజెపి నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా ఎంపీ గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ఎంపీని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాటకు దారితీసింది. బిఆర్ఎస్, బిజెపి నాయకులు పరస్పర వ్యతిరేక నినాదాలు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావుకు సమాచారం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ఒంటెత్తు పోకడలు ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రారంభోత్సవ సమయంలో గ్రామపంచాయతీ వద్ద ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గ్రామపంచాయతీని ప్రారంభించి వెళుతున్న సమయంలో బిజెపి నాయకులు ఎంపీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు ఆందోళన కారులను నచ్చజెప్పి అక్కడనుండి పంపించారు.

వదువు వివాహానికి నగదు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని సీఎం దత్తత గ్రామం ఎర్రవల్లి గ్రామంలో పేద నిరుపేద కుటుంబానికి చెందిన మంకోల్ల యాదమ్మ-మైసయ్య కూతురు శైలజ వివాహానికి మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రం ,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి లు ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును గ్రామ సర్పంచ్ భాగ్య బిక్షపతి ,ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వం అందిచే కళ్యాణ లక్ష్మి త్వరగా అందేలా చొరవ తీసుకుంటామని హామీనిచ్చారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఉపసర్పంచ్ కనకయ్య,బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షులు వెంకటరెడ్డి, నాయకులు పరుశురాం, యాదగిరి, పోచయ్య, నవీన్, బిక్షపతి తదితరులున్నారు.

ఐదో వార్డులో కంటి వెలుగు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని ఐదవ వార్డులో కంటి వెలుగు కేంద్రం నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి స్పందన బాగుందని వార్డు కౌన్సిలర్ వినోద్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

లక్ష్మా పూర్‌లో గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ





నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ ముంపు గ్రామం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామంలో శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయాలలో ముత్యా లమ్మ, పోచమ్మ మైసమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవం గ్రామ సర్పంచ్ కొలి చల్మ స్వామి, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలో అత్యంత భక్తి శ్రద్దల మధ్య జరిగింది. విఘ్నే శ్వర పూజ,పుణ్యవచన, పీఠార్చనలు, రత్నన్యాసం, జలాదివాసంతో పాటు రకరకాల పూజలు జరిపా రు. ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పూజలు చేశారు. వారిని గ్రామ సర్పంచ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పాత కక్షలతో ఒకరు హత్య

నవ తెలంగాణ - పటాన్ చెరు

పాత కక్షలతో ఒకరిని హత్య చేసి అనంతరం కుంటలో పడేసిన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని లక్డారం గ్రామానికి చెందిన శంకర్ తన కుటుంబ సభ్యులు కలిసి అదే గ్రామానికి అల్లుడు అయినా రాజంపేట సంగారెడ్డికి చెందిన మృతుడు రాజు(28)ను మేనమామ మల్లేశంతో గురువారం రాత్రి రాజంపేట నుంచి పిలిపించి శుక్రవారం తెల్లవారుజామున గ్రామ శివారులో కట్టెలతో కొట్టి దారుణంగా హత్య చేశారు. అనంతరం గ్రామ శివారులో గల దిబ్బకుంటలో పడేశారు. సమాచారం అందుకున్న పటాన్చెరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి మేనమామ మల్లేశం ఫిర్యాదు మేరకు సీఐ వేణుగోపాల్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిందితులంతా పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

అనారోగ్యంతో పాశం మైలారం సర్పంచ్ మృతి



నవ తెలంగాణ - పటాన్ చెరు

గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాశమైలారం సర్పంచ్ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని పాశమైలారం సర్పంచ్ ఎరుకలి పోచయ్య(58) కొంతకాలంగా కిడ్నీల వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి భార్య కొడుకు కూతురు ఉన్నారు. సర్పంచ్ ఎరుకల పోచయ్య మరణం పట్ల పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

ప్రమాదవశత్తు ట్రాక్టర్ దగ్ధం

నవతెలంగాణ రాయపోల్

సెల్ఫ్ మోటార్‌లో షాక్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశత్తు ట్రాక్టర్ దగ్ధమైన సంఘటన



రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాస రాజు తన వ్యవసాయ పనుల నిమిత్తం 3 సంవత్సరాల క్రితం మహేంద్ర ట్రాక్టర్ కొనుగోలు చేశారు. గురువారం తన వ్యవసాయ పొలంలో పొలము దుక్కిదున్ని సాయంత్రం చెట్టు కింద నిలిపి పశువుల వద్దకు వెళ్లారు. తిరిగి వచ్చి ట్రాక్టర్ ఇంటికి తీసుకెళ్దామని స్టార్ట్ చేయగా సెల్ఫ్ మోటర్ లో షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. డీజిల్ ట్యాంక్, టైర్లకు మంటలు వ్యాపించాయి. అప్పటికే చీకటి పడటంతో రాజు మంటలు ఆర్పి ప్రయత్నం చేసినప్పటికీ అదుపులో తీసుకురాలేకపోయాడు. దట్టమైన మంటలతో ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయింది. షార్ట్ సర్క్యూట్ వల్లనే ట్రాక్టర్ దగ్ధమైందని రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



నవ తెలంగాణ మెదక్ టౌన్

జిల్లా కేంద్రంలోని గో సముద్రం చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా కేంద్రంలోని అజంపుర కాలనీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో నివాసం ఉంటున్న మహమ్మద్ మోహిన్ (24) ఇంటి నుంచి 20వ తేదీ వెళ్ళిపోగా కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెదక్ పట్టణ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈనెల 23వ తేదీన గో సముద్రం చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం కావడంతో చెరువు గట్టుమీద మృతుని బట్టలు ఆధారంగా మృతుని కుటుంబీకులను పిలిపించడంతో బట్టలను గుర్తించిన కుటుంబీకులు తమ కుమారుడేనని తెలిపారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ

నాగసముద్రాల గ్రామంలో సర్పంచ్ తైదల రవీందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులను ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు ప్రారంభించారు. ఉపసర్పంచ్ చామంతుల లత, వార్డు మెంబర్లు శివారెడ్డి, సరిత, మంద భార్గవి, చామంతుల రాజమల్లయ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు సందవేణి రవీందర్, కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.